నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


అనంతపురం శ్రీ సత్యసాయి

మంగళవారం, 05 ఆగస్టు 2025

పేజీలు 15



# ఎక్సైజ్ సీఐ వసూళ్ల పర్వం



ఒక్కో షాపు నుంచి రూ.45వేలు వసూలు.

బుక్కరాయసముద్రం పరిధిలో 14 వైన్ షాపులు

- మొత్తం నగదు రూ.6.30లక్షలు
- బుక్కరాయసముద్రం పరిధిలో 80 బెల్ట్ షాపులు
- ప్రతి బెల్ట్ షాప్ నుంచి రూ.5వేలు వసూలు బెల్ట్ షాపుల మామూలే నెలకు రూ.4 లక్షలు.

03

ఈ అవినీతి మేడం నెల సంపాదన సుమారు రూ.10 లక్షలు. నేనొక్కటే తీసుకుంటానా? పైఅధికారులకు కూడా పంపించాలి అంటూ కింద స్థాయి అధికారులపై పెత్తనం.

అనంతపురం, మేజర్ న్యూస్

తన కింద పని చేస్తున్న ఒక ఎస్సై, కానిస్టేబుల్ తో ప్రతినెల ముక్కు పిండి వసూలు చేస్తున్న సిఐ. బదిలీలు జరిగినప్పటికీ తన పైరవీలతో రెండోసారి ఇక్కడే పోస్టింగ్ వేయించుకున్న ఘనత ఈ సిఐ,ది. అనంతపురం నగర శివారులో కూత వేటు దూరంలో ఉన్న బుక్కరాయసముద్రం పరిధిలో 14 వైన్ షాపులు ఉన్నాయి ఈ వైన్ షాపుల్లో ఏమి జరగాలన్న సిఐ మేడం కనుసన్నల్లో జరగాల్సిందే. నెల నెల ఒకటవ తేదీ లోపు టంఛనుగా మామూళ్ళు ఇవ్వకపోతే తీవ్రస్థాయిలో విజృంభిస్తుంది.



## వైద్య సేవలపై ఆరా

**యాడికిలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే**

**ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**అనంతపురం, మేజర్ న్యూస్** : తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం యాడికి మండల కేంద్రంతో పాటు గ్రామాల లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రికి సంబంధించి అవసర మైన ఎలాంటి సామాగ్రి మందులు ఇతర అవసరాల గురించి తనకు తెలియజేయాలని వెంటనే సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు. రోగులకు వైద్య సేవలను అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూ చించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ఆరా తీశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న అనేక సమస్యలపై ఎప్పటిక ప్పుడు తనకు నివేదికలు పంపాలన్నారు. వాటికి సంబంధించి పరిష్కారం చూపేలా ప్రత్యేక చొరవ

మిగతా 2లో



సత్యజిల్లా కార్యవర్గం ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో

## కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నిక ఏపిజిఈఏ

**ధర్మవరం టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా కార్యవర్గంలో కాలిగా ఉన్నటువంటి పోస్టులకు ఈ రోజు జిల్లా అధ్యక్షులు వి. బి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో కో ఆప్షన్ పద్ధతిలో జరిగినటువంటి ఈ కార్య క్రమంలో బెస్త. రవి, ముసల్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, ఆర్. మురళి లను శ్రీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసి డెంట్ లుగా ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరి గినది అలాగే జాయింట్ సెక్రటరీగా కే. భాస్కర్ రెడ్డి, కిషోర్‌లను ఏకగ్రీవం గా ఎన్ను కోవడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం ఎన్ను కోబడిన నూతన సభ్యులకు శాలువా కప్పి వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి సాంబ శివమ్మ, సత్యసాయి తాలూకా అధ్యక్షులు లక్ష్మీనా రాయణ రెడ్డి, ధర్మవరం తాలూకా అధ్యక్షు లు సాయి ప్రకాష్, కదిరి తాలూకా అధ్యక్షుడు ఫక్రు ద్దీన్, మడకశిర తాలూకా కార్యదర్శి రాంప్ర సాద్, ధర్మవరం టౌన్ ప్రెసిడెంట్ సాయి ప్రకాష్, ధర్మవరం టౌన్ సెక్రటరీ ఓబులేసు పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అదేమి కక్కుర్తి సారూ..



మండల అభివృద్ధిని మరిచి అవినీతి 'తిండి' కోసం ఆరాటం

- వచ్చిందంటే నాటుకోడి రూ.5 వేల కట్ట జేబులో పడాల్సిందే
- వీటిని చేర్చే బాధ్యత రాజకీయ సిఫారసులతో వచ్చిన క్షేత్ర సహాయకులదే
- చేసే పనులను బట్టి ఇతర శాఖల నుంచి భారీగా పర్సంటేజీలు
- ఆ అధికారి చిన్న వయస్కుడైన మాటలతో కాలక్షేపం
- ధర్మవరం నియోజకవర్గం లో ఓ మండల అభివృద్ధి అధికారి అవినీతి తిండి బాగోతమిది

**ధర్మవరం నియోజకవర్గంలో ఓ మండలానికి అభివృద్ధి అధికారి అందులోనూ ఆశామాషి అధికారి కాదు... గ్రూప్-2 స్థాయి అధికారి అందులోనూ పిన్న వయసుకుడు ... నియోజకవర్గ ప్రధాన కేంద్రం అది... ఆ మండలాన్ని శాసించే అధికారం ఉంటుంది. అభివృద్ధి పరంగా పాలనను పరుగులు పెట్టించి అన్ని గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించే శక్తి సామర్థ్యాలు ఉన్న అధికారి... అయితే అభివృద్ధిని పక్కన పెడుతూ గారడీ మాటలతో కాలక్షేపం చేస్తూ అవినీతి తిండి కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ఈ అధికారికి నాటుకోడి చికెన్ అన్నా.... నాటుకోడి పులుసు అన్న మహా ఇష్టమట.**

శ్రీ సత్యసాయిజిల్లా మేజర్ న్యూస్ ప్రతినిధి

ఆదివారం వచ్చిందంటే నాటుకోడి ముక్క నోట్లో పడాల్సిందేనంట.... అందులోనూ తమ జేబులో నుంచి కాసులు తీయకుండానే ఆ ముక్క పడాలి... అందుకు ఆ అధికారి ఎంచుకున్న అక్రమ అవినీతి మార్గం రాజకీయ నాయకుల సిఫారసుతో నియమింపబడిన క్షేత్ర సహాయకులు. వీరు ఎప్పుడు ఉంటారు ఎప్పుడు ఊడిపోతారు తెలియదు...

మిగతా 3లో



## ప్రజల చేతిలో ప్రభుత్వం... పోస్టర్ ఆవిష్కరణ...

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్** : ప్రతినెల 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలను నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జీఓఏపీ, మనమిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకురావడం జరిగిందని, ఒక నంబర్ ద్వారా 200 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందని, 9552300009 అనే నంబర్ పై అవగాహన కల్పించాలన్నా రు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. ర్యాలీలలో విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొనాలని, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, డిఎల్డిఓలు ర్యాలీల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.

## బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మాడెనహళ్లి సచివాలయం లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది తోసిప్, రంగస్వామి ఇటీవలే సాధారణ బదిలీలలో భాగంగా వెళ్లిన విషయం విధితమే.. ఈ సందర్భంగా గ్రామస్తులు సోమవారం వివిధ పార్టీ నాయకులు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు తొండ వెంకటేశులు, బొమ్మన్న, చింతపండు ఆంజనేయులు, హనుమంత, కుమార గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల విశిష్టతను విస్తృతం చేయాలి

### ఆగస్టు 1వ తేదీ నుంచి 7వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తల్లిపాల విశిష్టతను విస్తృతం చేసేలా గర్భవతులు, బాలింతల్లో విస్తృత అవగాహన పెంచాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల 2025 పోస్టర్లను తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆవిష్కరించారు. మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి, వాటి విశిష్టతను గర్భవతులు, బాలింతల్లో విస్తృత అవగాహన పెంచాలని గుర్తు చేశారు. తల్లిపాలు బిడ్డ హక్కు, తొలి టీకా, ఆరోగ్య భవితకు బలమైన పునాది అని వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుతో పాటు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, రాజేశ్వరి, శ్రీదేవి, ఆర్ ఐ రామకృష్ణ, వార్డెన్ జగన్నాథ్, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, ఏవో రామకృష్ణుడు, వెలుగు అధికారి శివయ్య, స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ ప్రకాష్ గౌడ్, కుళ్లాయప్ప, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ, ఈ పంట నమోదుపై సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం మండలంలోని వీఆర్వోలు అగ్రికల్చర్ అసిస్టెంట్స్ మరియు గ్రామ సర్వేలకు తహసీల్దారు అనిల్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ మరియు ఈ పంట నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవకు సంబంధించి వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన సంబంధిత రైతులకు న్యాయం చేయాలని తెలిపారు. ఖరీఫ్ నందు రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నందు నమోదు చేయాలని సిబ్బందిని మరియు విఆర్ఓ లను ఆదేశించారు. కౌలు రైతు పత్రాలను కూడా జాగ్రత్తగా మంజూరు చేయాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్, పిజిఆర్ఎస్, జాయింట్ ఎల్ పి యం, రీ సర్వే తదితర అంశాలపై వీఆర్వోలను మరియు గ్రామ సర్వేయర్లను సమీక్షించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్, వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, డిప్యూటీ తహసిల్దార్ మధు, గురుబ్రహ్మ ఆర్ఐ, నగేష్ విఆర్వోలు, సర్వేయర్లు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.







ఉమ్మడి జిల్లాలో జూన్ నెలలో మృతి చెందిన

## ముగ్గురు హెూంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**జిల్లా ఎస్పీ.జగదీష్, చేతుల మీదుగా, 5,31,200/- ల చెక్కులు అందజేత**

**వితరణగా ఒక్క రోజు వేతనాన్ని అందజేసిన ఉమ్మడి జిల్లా హెూంగార్డులకు అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది జూన్ నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హెూంగార్డులకు జిల్లా ఎస్పీ. జగదీష్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి తోటి హెూంగార్డులు నుంచి ఒకరోజు వేతనం. 5,11,200, గవర్నమెం ట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ. 10 వేలు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన హెూంగార్డు బి.తిరుపాల్ నాయక్ కుటుంబానికి గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ 10 వేలు ... శ్రీసత్యసాయి జిల్లా హెూంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి రూ. 10 వేలు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ జగదీష్, ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాల యంలోని తన ఛేంబర్లో అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఉమ్మడి జిల్లా హెూంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హెూంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలపై ఆరా



▸▸ మొదటి పేజీ తరువాయి

చూపుతానని తెలిపారు.

**విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే జెసి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందరికీ తల్లికి వందనం అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చిన్న స్థాయి నుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకెళ్లాలని వాటిని సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేటి విద్యార్థులే భవిష్యత్తుకు పునాది అని వారికి సూచనలు చేశారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేందుకు దిశా నిర్దేశం చేశారు.

## బెలుగుప్ప గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో బెలుగుప్ప సెక్టర్ అంగన్వాడి కేంద్రం 3లో తల్లిపాల వారోత్సవాలు సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యం లో ఏఎన్ఎం, మహిళా పోలీస్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్ల పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాలను మూడవ రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, పుట్టిన అరగంటలోపు పాలు పట్టాలని, బిడ్డకు ముర్రుపాలు మొదటిగా ఆరు నెలల వరకు తల్లిపాలు కొనసాగించాలని, ఇతర పానీయాలు తాగించకుండదని, గర్భిణీ, బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

## కసాపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలంలోని కసాపురం అంగన్వాడి కేంద్రం నందు ఏర్పాటు చేసిన తల్లి వారోత్సవాల్లో ఎమ్మార్వో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల తల్లికి గర్భాశయ రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని, ముర్రిపాలు బిడ్డకు మొదటి టీకా 6 నెలలు పాటు కచ్చితంగా బిడ్డకు పాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక డ్రైవర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం

### ఉరవకొండ డిపో మేనేజర్ ఎస్ హంపన్న



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రజా రవాణా సంస్థ డిపోలో దినసరి వేతనం కింద పని చేయుటకు డ్రైవర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎస్.హంపన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన డ్రైవర్లు వారి డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, ఆర్టీవో ఆఫీస్ నుంచి లైసెన్స్ క్లియరెన్స్ ధ్రువీకరణతో పాటు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు డిపోలో అందజేయాలన్నారు. తరువాత వైద్యుల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని, దాని ఆధారంగా డ్రైవింగ్ పరీక్షకు పంపుతామని గుర్తు చేశారు. డ్రైవింగ్ పరీక్షల ఎంపికైన వారిని దినసరి వేతనం కింద డ్రైవర్ గా బస్సులు నడిపేందుకు నియమించుకుంటామని చెప్పారు. అనుభవం కలిగిన డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అంత్యక్రియల కోసం రూ.15వేలు ఆర్థిక సాయం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలం తూట్రాళ్లపల్లె గ్రామ వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ అనారోగ్యం వలన ఆదివారం మృతి చెందడం జరిగింది. వారి అంత్యక్రియల నిమిత్తం రామకృష్ణ భార్య నాగమ్మకు రూ.15000లు నగదును అందజేయడమైనది. ఈయనకు ఇద్దరు కుమార్తెలు లక్ష్మీనారాయణమ్మ, సరస్వతి మరియు ఇద్దరు కుమారులు గురుమూర్తి, సోమశేఖర్ సంతానంగా కలరు.

## ముర్రుపాలే.. బిడ్డకు మొదటి టీకా

### : ఐసిడిఎస్ సూపర్వైజర్ జె పద్మావతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని కొత్త కొట్టాల 2అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జె పద్మావతి మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు పట్టించడం వల్ల తల్లికి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండ ఉంటాయి. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని 6నెలల వరకు కేవలం తల్లి పాలు పట్టించి అని తెలియజేశారు. ఏఎన్ఎం విద్య, ఎంఎస్కె లు సబిహ, తేజస్విని, ఎడబ్ల్యూడబ్ల్యూ బృందా, ఏ డబ్ల్యు హెచ్ హేమలత, ఆశా, కీర్తి, గర్భిణులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు. అలాగే గ్రీవెన్స్ లో అసిస్టెంట్ కమిషనర్ చేత తల్లిపాల పోస్టర్లను ఆవిష్కరించారు.





# అపూర్వం ఈ కలయిక..

**పాతిక సంవత్సరాల తర్వాత కలుసుకున్న కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ లో విద్యార్థులు..**

**అప్పటి ఉపాధ్యాయులకు ఘన సత్కారం..**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వజ్రకరూర్ మండల కేంద్రంలోని కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వజ్రకరూరు మండలం కేంద్రంలోని కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్య బుద్దులు నేర్పిన గురువులను శాలువా, పూలమాల, మెమొంటో తో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు తర్వాత మళ్లీ అందరం ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా మిత్రులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ను గుర్తు చేసుకున్నారు.

అనంతరం తమతో పాటు చదువుకొని పూర్వ విద్యార్థులు మృతి చెందిన తమ మిత్రులకు ఘనంగా నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాప కాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు ఆత్మీయంగా పలక రించుకున్నారు. కార్యక్రమంలో 2000- 2001 ఆర్గనైజింగ్ కమిటీ పూర్వ విద్యార్థులు, హెచ్ఎం శకుంతలమ్మ, ఉపాధ్యాయులు నాగరత్నమ్మ శ్రీదేవి నరసింహులు రామకృష్ణ, జిక్రియ, రామాంజనేయులు తిమ్మరాజు రమణ కుమార్, కాంట్రాక్ట్ అధ్యాపకులు లక్ష్మీపతి చంద్రశేఖర్ నాన్ టీచింగ్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# అదేమి కక్కుర్తి సారూ..

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చిన అవకాశం వారి ద్వారా కూడా నాలుగు కాసులు వెనక్కి వేసుకోవాలని చూస్తుంటారు. అందులో తమ వంతుగా లాగేస్తే పోలా అనుకున్నాడో ఏమో అన్నంతపని చేసేస్తున్నారు ఆ అదికారి. ఆదివారం వచ్చిందంటే ఒక్కోరు ఒక్కో వారం అడిగినంత నాటుకోడి వాటితోపాటు రూ. 5000 నగదును కవర్లో పెట్టి అందించే బాధ్యతను ఆ సహాయకులకు అప్పజెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా మధ్యలో ఏ గ్రామానికి కైనా పర్యటిస్తే స్థానిక రాజకీయ నాయకులు డిన్నర్ పార్టీ ఏర్పాటు చేశాలా ప్రణాళికను ముందునే సిద్ధం చేస్తారన్న విమర్శలు లేకపోలేదు. అంతటితో ఆగని ఆ అధికారి మిగిలిన శాఖల ద్వారా వారి పనులు లేదా ఎస్టిమేషన్ బట్టి 5 నుంచి 7 శాతం పర్సెంటేజ్ రూపంలో దండుకుంటున్నారన్న విమర్శలు మండల వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. తమ పనులను నెరవేర్చుకోవడం కోసం కొందరు రాజకీయ నాయకులు కూడా ఖర్చుకు వెనకాడకుండా అప్పు సప్పు చేసి నాటుకోడితో గ్రాండ్ గా డిన్నర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఓ నాయకుడు ఓ మాటల సందర్భంలో పేర్కొనడం విశేషం.

**అవినీతి' తిండి' కోసం ఆరాటం....**

సమాజంలో ఎంతో విలువైన ఉద్యోగం... హుందాగా వ్యవహరిస్తూ మండలంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకునేటువంటి ఉన్నతమైన స్థానం ఆయనది. అందులోనూ చిన్న వయస్సు కూడా... కాలక్షేపం మాటలతో సమస్యల పరిష్కారాన్ని మరచారు. అయితే అవినీతి తిండిలో మాత్రం ఆరితేరిపోయాడన్న విమర్శలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఆయన తిండి చూస్తే మనం చిన్నతనంలో చదువుకున్న బకాసురుడు పాఠం గుర్తుకోస్తుంది. ఆ బకాసురుడు ఎలా ఊరు మీదపడి ఎడాపెడ ఎలా తినేస్తాడో ఈ అధికారిని చూస్తే గుర్తుకురాక మానదు . ఇలా ప్రతి వారం వారం రాజకీయ నాయకుల సిఫారసు చే నియమించబడిన సహాయకులు ఆ అధికారికి ఒకవైపు ముక్క మరోవైపు నోట్ల కట్ట ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.. ఒప్పందమేరకు ప్రతివారం ఒక్కొక్కరు చొప్పున నాటుకోడి చికెన్, రూ.5000 నోట్ల కట్ట కవర్లో పెట్టి ఇవ్వాల్సి ఉంటుంది. ఆ అధికారి ఆదేశాలు ఎవరైనా పాటించకపోతే విజిట్ పేరుతో వారిని ఇబ్బందులకు గురి చేస్తుంటారు అన్న భయంతో ఎవరు వంతు వచ్చినప్పుడు వారు అన్ని సమకూరుస్తుంటారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

**మిగిలిన శాఖల నుంచి పర్సెంటేజీ రూపంలో వసూళ్లు....**

మండల అభివృద్ధి శాఖలో కేవలం ఒక సాకే కాదు పలు శాఖలు మిళితమై ఉన్నాయి. అన్ని శాఖలకు కాంట్రాక్టర్లు ఉండగా మరికొన్ని శాఖలను ఆ శాఖకు చెందిన కొందరు ఉద్యోగులు పర్యవేక్షిస్తుంటారు. ఈ పనులు లేదా ఎస్టిమేషన్ ద్వారా వచ్చే పైకాన్ని బట్టి పర్సెంటేజ్ రూపంలో దండుకుంటారన్న విమర్శలు లేకపోలేదు. 5 నుంచి 7 శాతం పర్సంటేజీలు చేస్తుంటారనీ ఓ కాంట్రాక్టర్ అంతర్గత సమావేశంలో పేర్కొనడం గమనార్హం. కాసులు ఇవ్వకపోతే ఆ కాంట్రాక్టర్ లేదా మరో వ్యక్తి పై ఆగ్రహం వ్యక్తం చేయరు. కేవలం మాటల ద్వారా తమ గారిడీమాటలు మాట్లాడుతూ కాలక్షేపం చేస్తూ వారిని మంచి మాటలతోనే బిల్లులు చేయకుండా తిప్పుకుంటారన్న విమర్శలు లేకపోలేదు. ఆ పని చేస్తే మనల్ని అవినీతిపరులుగా చిత్రీకరిస్తారు జాగ్రత్త.... మనం చేసే అవినీతి అక్రమాలు మూడో కంటికి తెలియకుండా చేసుకుందాం... మన అవినీతి ఎక్కడ బయటపడుతుందో కొందరిని సరెండర్ అయితే మనల్ని నిత్యం అవినీతిపరులుగా చిత్రీకరిస్తారు. వారికి ఎందుకు అవకాశం ఇవ్వాలి... ఏ పత్రికకు ప్రకటనలు ఇవ్వద్దు.... అలా చేయడం వల్ల మన అవినీతి మనమే బయట పెట్టుకున్నట్లు ఉంటుంది. జాగ్రత్తగా మసులుకోండి అంటూ ఆ అధికారి కిందిస్థాయి సిబ్బందికి నిత్యం ఇచ్చే ఉపదేశమిది. ఆ అధికారి నోట వచ్చే ఆ మాటలు విన్న కొందరు సిబ్బంది అమ్మో.... ఏం అధికారి అంటూ నొచ్చుకునే సిబ్బంది లేకపోలేదు.

## 100 ప్యాకెట్ల బియ్యం స్వాధీనం, వాహనం సీజ్

**పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై విజిలెన్స్ సీఐ జమాల్ బాషా, ఆకస్మిక తనిఖీలు.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విజిలెన్స్ అధికారి ఆదేశాల తో విజిలెన్స్ సిఐ జమాల్ బాషా వారి సిబ్బంది అక్రమంగా తరలిస్తున్నారు అన్న సమాచారంతో పిడిఎస్, 100 ప్యాకెట్ల బియ్యాన్ని ఒక వాహనాన్ని, బొమ్మనహాళ్ సమీపంలోని స్వాధీనం చేసుకున్నారు. పేదల అందాల్సిన బియ్యాన్ని వక్రమార్గంలో అమ్మడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ జమాల్ బాషా హెచ్చరించారు అనంతపురం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేసినట్లు తెలియజేశారు వీరిపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు.

# ఎక్సైజ్ సీఐ వసూళ్ల పర్వం

▸▸ మొదటి పేజీ తరువాయి

**బుక్కరాయసముద్రం పరిధిలో సుమారు 80 బెల్ట్ షాపులు**

ప్రతి బెల్ట్ షాపులోనూ రూ.5000 ప్రతినెల క్రమం తప్పకుండా ఇవ్వాల్సిందే డబ్బులు ఇవ్వని వారి తాటతీస్తుంది మేడం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. నేను రెండవ సారి ఇక్కడ పోస్టింగ్ తీసుకుంటున్నాను ఎవరు ఎక్కడ ఏం తీసుకుంటున్నారు అన్నీ నాకు తెలుసు అని వారిపై పెత్తనం చెల్లాయిస్తుంది ఈ మేడం.

బుక్కరాయసముద్రం ఎస్సై, ఒక కానిస్టేబుల్ని అన్ని షాపులకు పంపి బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తూ ఉంది. ఉన్నతాధికారులకు నెల నెల మామూలు ఇవ్వాలని కచ్చితంగా వసూలు చేయాలని పెత్తనం చెలాయిస్తోంది సిఐ మేడం. ఉన్న స్థాయి సిబ్బందికి, ఎంగిలి చేత్తో మెతుకులను విసురుతూ ఉందని, భోగట్ట. ఈ విషయంలో కింద స్థాయి సిబ్బంది చాలాసార్లు గొడవ పడినట్టు సమాచారం. మేడం చెప్పినట్లు వింటే ఎంతకైనా ఎక్కువ, ధరకు మద్యం అమ్ముకోవచ్చు, మేడమ్ గారికి మామూలు సక్రమంగా ఇవ్వకపోతే తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ అవుతాయి వైన్ షాపులలో పనిచేసే సిబ్బంది, సరిగా ప్రవర్తించకపోతే వారి ప్లేస్లో వేరే వాళ్ళని ఏర్పాటు చేస్తుంది. ఈ సీఐ మేడం. ఇవన్నీ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ మామూలు మత్తులో జోగుతున్నట్లు సమాచారం, నెల నెల మామూలు తీసుకుంటున్న ఈ సీఐ మేడం మరిన్ని కథనాలు మరో సంచికలో..

## బెలుగుప్ప శ్రీ రామేశ్వర ఆలయంలో శ్రావణమాస పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర ఆలయంలో శ్రావణ మాసం రెండవ సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. శ్రావణమాసం కావడంతో భక్తుల అధిక సంఖ్యలో పూజలో పాల్గొని స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## యాడికి, రాయల చెరువు
# ఆశ్రమాలలో అన్నదానం



యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని యాడికి అగాపే, రాయల చెరువు లీలావతి వృద్ధాశ్రమాలలో సోమవారం శ్రీకాంత్, కూచి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. బడిగించిన తులసి రాముడు కుమారుడు శ్రీకాంత్ 15వ జన్మదినాన్ని పురస్కరించుకొని యాడికి ఆగాపే ఆశ్రమంలో, కూచి సూర్యనారాయణ తన తండ్రి వెంకటనారాయణ ఆరవ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మీదేవి, శంకరయ్య, కొప్పుకుమారి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం

యాడికి, మేజర్ న్యూస్ : తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రం చింతరాయపల్లె, కమలపాడు తదితర గ్రామాలలో సోమవారం మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి మండల కన్వీనర్ సంజీవరాయుడు ఆధ్వర్యంలో రీకాల్ మ్యానిఫెస్టో కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలకు వివరించారు. అందులో భాగంగా సూపర్ సిక్స్ హామీలపై బాబు ఇచ్చిన మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ద్వారా ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెన్నపూస వెంకట రామిరెడ్డి, బొగతి బ్రహ్మానందరెడ్డి, మండల కన్వీనర్ సంజీవరాయుడు, పేరం రామిరెడ్డి, మల్లికార్జున, వాసుదేవ రెడ్డి, లక్కు రామిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, హరీష్ రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి**



కణేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం కురుబ అమరేష్ తండ్రి కురుబ మల్లయ్య మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ కాపు భారతి సోమవారం ఎర్రగుంట గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కురుబ మల్లయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తు అతను లేని లోటును భరించగలిగే శక్తిని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరారు. కుటుంబానికి అందరూ అండగా ఉంటామని తెలిపారు.



## ఫుడ్ ఫాయిజన్ బాధితులను పరామర్శించిన.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భ్రమరాంబ దేవి పరిశీలించడం జరిగింది. ఫుడ్ ఫాయిజన్ తో చికిత్స పొందుతున్న శింగనమల మండలం పెద్ద మట్లగొంది గ్రామానికి చెందిన 14 మందికి జరుగుచున్న చికిత్సలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వాంతులు, విరేచనాలకు గల కారణాలని గురించి అక్కడే ఉన్న తరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డా. శంకర్ నాయక్,సీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ మరియు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎలాంటి డయోరియా కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు.సకాలంలో మెరుగైన చికిత్స అందివ్వాలని సీహెచ్ సీ సిబ్బందికి తెలియజేశారు.

## ఏపీ ప్రభుత్వంతో జేఎన్టీయూఏ ఒప్పందం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తెలిపారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో ఈ ఎంఓయు కుదుర్చుకోవడం జరిగిం దని, విశ్వవిద్యాలయంలో ఉన్న కెమికల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఫ్యాకల్టీ ఎక్స్పర్ట్లు ఉపయోగించుకుని ఇండస్ట్రీస్ పరిశ్రమలలో సేఫ్టీ ప్రోగ్రామ్స్ ను మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే మనకున్న టెక్నికల్ నాలెడ్జ్ను రీసెర్చ్ కు సంబంధించిన సేఫ్టీ ఎక్యుప్మెంట్ను వాడుకొ ని ఏదైనా ప్రమాదం జరిగితే దానికి కారణాలు క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి ఈ ఎక్స్పర్ట్ ను వాడుకోవడం జరుగుతుందని తెలిపారు. సేఫ్టీ ఆడిట్ రిపోర్ట్ ను పరీక్షించడం అధ్యయనం చేయడం దీనికి కావలసిన చేర్పులు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడు తుందని దీనికి సంబంధంగా డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారు కావాల్సిన రీసెర్చ్ ఎక్విప్మెం ట్‌కు ఫండింగ్ సపోర్ట్ చేస్తారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటెన్షిప్ ఇండస్ట్రీ వారు ఇప్పిస్తారు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ప్రతి ఇండస్ట్రీకు సేఫ్టీ ఆఫీసర్స్ రిక్రూట్మెంట్ చేయాలని పరిశ్రమలకు ఆదేశం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమం లో డి ఏ పి ఆచార్య సత్యనారాయణ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నుంచి శేష గిరిబాబు, సెక్రటరీ ఫర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అడిషనల్ సెక్రటరీ ఫర్ లేబర్ గంధం చంద్రుడు, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహన్ రావు, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన ఎమ్మెల్యే అమిలినేని

### కుందుర్పి చెరువు కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు చొర్వతో మండల కేంద్రమైన కుందుర్పి చెరువు కట్ట మరమ్మత్తు పనులను సోమవారం ప్రారంభమైనట్లు మండ్లి చెరువు కమిటీ అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు తెలిపారు. రైతుల సమస్యల దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో 28 చెరువుల పరిధిలోని చెరువుల మరమ్మతు పనులకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవడం చాలా సంతోషకరమన్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక చెరువుకట్టు మరమ్మత్ పనులకు సోమవారం శ్రీకరం చుట్టారు. చెరువుల నుండి పొలాలకు నీరు వెళ్లే తూములు, కాలువల మరమ్మతు పనులను పూర్తి చేస్తామన్నారు. సంబంధిత శాఖ మంత్రి తో మాట్లాడి చెరువు పనుల అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యేకు అనేక మంది కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో చెరువుకట్టు సంఘం అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, ఉపాధ్యక్షులు లోకేష్ డైరెక్టర్లు లేపాక్షి హనుమంతు, మఠం మల్లికార్జున, రమాదేవి, నేసే హనుమక్క , తెలుగుదేశం పార్టీ నాయకులు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకున్నా.. శస్త్ర చికిత్సలు







### అమాయకుల ప్రాణాలు తీస్తున్న వైద్యులు

### ఐదు నెలల గర్భవతి మృతిపై సర్వత్రా విమర్శలు

### సీజ్ చేసిన ఆసుపత్రిలో శస్త్ర చికిత్స ఎలా చేశారని ప్రశ్న...

### గతంలో జరిగిన వ్యవహారంపై నేటికీ చర్యలు శూన్యం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీకర ఆసుపత్రిలో ఆదివారం ఐదు నెలల గర్భవతి మృతి చెందడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి ఆదివారం పెద్ద ఎత్తున నగరంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ అంశానికి సంబంధించి జరిగిన తంతుపై సమగ్ర విచారణ చేసి వైద్యుడి పట్టాను పూర్తిగా రద్దు చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి గతంలో లావణ్య ఆసుపత్రిగా పేరు పెట్టుకొని ఓ వివాహిత కు వైద్యం అందించే క్రమంలో ఆమెకు తీవ్ర అనారోగ్యం పాలు చేసిన వైనం మరువకముందే మరోసారి ఓ అమాయకురాలి అభాగ్యురాలి ప్రాణాలతో చెలగాటం ఆడి ఆమె మృతికి కారకులయ్యారు..

### కనీసం అనుమతి లేదు..

గతంలో జరిగిన అంశానికి సంబంధించి లావణ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. సంబంధిత రమణ నాయక్ వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కు నివేదిక అందించారు. ఆయన కనీస చర్యలు తీసుకోకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కూడా ఆయనను సంబంధిత వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కానీ తాను నివేదికను ఉన్నతాధికారులకు నివేదించానని డొంక తిరుగుడు తప్పుడు మాటలు తప్పుడు వ్యవహారాలతో ఈ అంశాన్ని తప్పుదోవ పట్టించి ఓ అమాయకురాలి ప్రాణం పోయే విధంగా సంబంధిత అధికారుల వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ హాస్టల్ వ్యవహారంలో భారీ మొత్తంలో అవకతవకలు జరిగినాయని నెలకొన్న అంశంలో ఇలాంటి వ్యవహారం కూడా ఆయన చేసి మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### తప్పుడు నివేదికలతో అనుమతి

లావణ్య డెంటల్ ఆసుపత్రి పేరుతో వైద్య ఆరోగ్య శఖ అధికారులతో అనుమతిని పొందినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి మేజర్ న్యూస్ కు వెల్లడించారు. తాము ప్రస్తుతం శ్రీకర ఆసుపత్రి కొనసాగిస్తున్న ఆసుపత్రిలో పైన ఉన్న విభాగంలో లావణ్య డెంటల్ పేరుతో ఆమె అనేకసార్లు తమకు అనుమతి అందించాలని కలెక్టర్కు విన్నవించడంతో పాము డెంటల్ కోసం మాత్రమే అనుమతి అందించామని ఆమె స్పష్టం చేశారు. కానీ ఎలాంటి అనుమతులు లేకున్నా శస్త్ర చికిత్సకు ఆయనకు ఎలాంటి సంబంధం లేకపోయినా ఎందుకు ఈ శస్త్ర చికిత్స చేశారు అన్న అంశంపై ఉన్నతాధికారులతో పాటు చట్టపరమైన చర్యలకు తాము నివేదికలను అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.

### పిసిపిఎన్‌డిటి యాక్ట్ వర్తించదా..

అభాగ్యురాలైన ఐదు నెలల గర్భిణీ మృతి చెందడంతో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున అబార్షన్లు జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల కనుసన్నలలో ఈ వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. వీటిలో భాగంగా సంబంధిత అధికారులు ఆయా ఆసుపత్రులలో నెలవారి మామూళ్ల మత్తులో ఉండడంతో జిల్లాలో యదేచ్ఛగా అబార్షన్ల వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పలు గైనక్ విభాగాలకు సంబంధించిన ఆసుపత్రులలో ఉదయం ఎలాంటి హడావుడి కనిపించకపోయినా చీకటి పడితే వారి చీకటి వ్యవహారం బయట పడుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. వీరికి ప్రధానంగా ఆయా ప్రాంతాలలో ఉన్న ఆశా కార్యకర్తలు బావులుగా వ్యవహరించి ఒక్క కేసు నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.

> **కఠినంగా వ్యవహరిస్తాం**
>
> **డాక్టర్ ఈ బీ దేవి**
> **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అనంతపురం**
>
> జిల్లా కేంద్రంలోని శ్రీకర ఆసుపత్రిలో జరిగిన వ్యవహారంపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తెలిపారు. ఈ అంశానికి సంబంధించి సంబంధిత వైద్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన లీగల్ అడ్వైజర్ ద్వారా నోటీసును పంపుతున్నామని తెలిపారు. తమను తప్పుదోవ పట్టించి ఈ వ్యవహారంలో సంబంధిత వైద్యశాల వారు వ్యవహరించారని ఆమె స్పష్టం చేశారు.



తీసుకున్న అప్పులకు పత్రాలు రాస్తున్న దస్తగిరి దంపతులు



ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులు

# మహా.. మాయలోడు..

### రూ.2 కోట్లు మేర అప్పులు... ఎగ్గొట్టే యత్నం

### మాయమాటలతో ముగ్గులోకి దించుతున్న దంపతులు

### గుత్తి మండలంతో పాటు కడప జిల్లాలకు చెందిన బాధితులు

### న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**గుత్తి, మేజర్ న్యూస్ :** వ్యాపారం పేరుతో అనేక మంది అమాయక జనంతో లేని పోని అశలు చూపించి లక్షలు కాదు ఎకంగా కోట్లు రూపాయలు అప్పలు చేసి వాటిని ఎలాగైనా ఎగరవేసేకి ప్రయత్నంలు జరుగుతున్నట్లు బాధితులు సోమవారం గుత్తి సిఐ వేంకటేశ్వర్లుకు పిర్యాదు చేశారు. గుత్తి పట్టణంలో జేడ్ వీరారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న దస్తగిరి అతని బార్య తమతో అప్ప తీసుకున్న అప్ప చేల్లించమని అడుగుతున్న పట్టించుకోలేదని సుబ్బయ్య, పవన్ శేఖర్ తో పాటు మరికొందరు ఫిర్యాదు చేశారు. గుత్తి మండలంతో పాటు పేద్దవడగూరు కడపజిల్లాకు చేందిన వారితో మాయమాటలు చెప్పి రెండు కోట్ల వరకు అప్పులు చేశాడు. మాయం లేదు మంత్రం లేదు కేవలం తన ఇంటికి వచ్చిన వారికి తీయని మాటలతో వ్యవహారాన్ని చెక్కబడుతున్నారు. అప్పలు ఇచ్చిన వారు ఇంటికి వచ్చి అప్ప చేల్లించమని అడుగంతే వారి లేని పోని ఆరోపణలతో కేసులు పేడుతామని భయభ్రాంతులకు గురించి చేస్తున్నట్లు ఆరోపణలు. తమ డబ్బులు ఇచ్చి వారితో కేసులు పేట్టించుకోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితికి తాము ఉన్నామని బాధితులు వాపోతున్నారు. డబ్బులు చేల్లించమంటే డొంక తిరుగుడు మాటలు చెబుతూ వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. లక్షలు అప్పులు ఇచ్చిన వారికి డబ్బులు ఇవ్వనందుకు ఓపిక నశించండంతో వ్యవహారం సర్వత్ర ఆసక్తి రేకెత్తించి పోలీస్ స్టేషన్ కు పంచాయతీ చేరింది. వందల సంఖ్యలో బాధితులు అక్కడికి చేరుకొని తమకు జరిగిన అన్యాయంపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మాకు న్యాయం చేయాలని మొర పెట్టుకున్నారు. ఈ విషయం పై ఫిర్యాదులను పోలీసులు తీసుకున్నారు.

## నులిపురుగుల నివారణ పోస్టర్లు ఆవిష్కరణ..



పుట్టపర్తి.మేజర్ న్యూస్: జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. శు క్రవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1-19 ఏళ్ల వయసు గల పిల్లలకు ఈ మాత్రలు వేయించాలన్నారు. భోజనం చేసిన అర గంట తర్వాత వేసుకోవాలన్నారు. ఎవరైనా తప్పిపోతే 20న వారికి అందించాలని తెలిపారు. అనంతరం నులిపురుగుల నివారణ కార్యక్రమంపై పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం,ఆర్బిఎస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ సునీల్ , ఎన్డిడి జిల్లా కో ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించండి

### - అర్బన్ తహశీల్దార్ హరికుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగష్టు 1 నుండి 7 వరకు అనంతపురము అర్బన్ పరిధిలో అన్ని డివిజన్లల్లో విజయవంతంగా నిర్వహించాలని తహశీల్దార్ హరి కుమార్ ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. సోమవారం అనంతపు రము అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను తహశీల్దార్ హరికుమర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే ఆరోగ్య రక్ష అని, పిల్లల మానసిక దృడత్వం, ఎదుగుదలకు దోహదపడుతుం దన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పి.విజయలక్ష్మి, ఎస్. హేమలత, భారతి, జ్యోతి, ఝాన్సీరాణి, కార్యాలయ ఉద్యోగులు,ఆర్జీదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తహశీల్దార్ మోహన కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ మండల పరిధిలోని భూ సమస్యలు, ఇళ్ల పట్టాల సమస్యలపై ప్రజల నుంచి ఎనిమిది ఆర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మోహన్‌కుమర్ తెలిపారు. కురుగుంట గ్రామ పంచాయితీలోని మాకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను ఆక్రమించుకుంటున్నారని బాధితులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఆర్జీలను పరిశీలించి పరిష్కారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ సందీప్, సర్వేయర్ రామకృష్ణ, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అనంతపురము అర్బన్** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అర్బన్ తహశీల్దార్ హరికుమర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు.కులం, ఆదాయ సర్టిఫికెట్లు, ఫ్యామిలి మెంబర్ సర్టిఫికెట్ల, రేషన్‌కార్డుల కోసం ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రభాకర్, డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము వహించరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలేని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని ,వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు . ఈ కార్యక్రమములో ఏఎన్ఎం శిరీష సుస్మిత ఆశాలు భారతి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు భాస్కర్ రెడ్డి,రామాంజనేయులు యాదవ్ తెలి పారు. జిల్లా కార్యవర్గ సమావేశం మామిళ్ళకుంట క్రాస్ లోని సంఘం కార్యాలయం లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం అధ్యక్షుల వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రేపటి నుంచి రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అన్న కార్యక్రమాన్ని నిర్వహించనున్న మన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు దాదాపుగా 35000 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యల అవగాహన పై వరుసగా మూడు నెలల పాటు రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అన్న కార్యక్రమం ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నారు. ఇవాళ సంఘ్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కార్య వర్గంలోకి ఎన్నికయిన సాంబశివమ్మ గారికి ఘన సన్మాన చేశారు. వివిధ జిల్లాలు అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం లోని కార్యవర్గ సభ్యులు బదిలి సమయం లో తిరిగి వారి పాత స్థానం పొందేలా చేయడం లో అధ్యక్ష,కార్యదర్శుల పాత్ర అమోఘం అని కొనియాడారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### - ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటూ స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభా గం అధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం, వాటి దుర్వినియో గంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకుని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అంతేకాకుండా యువత డ్రగ్ వాడకానికి అలవాటు పడోద్దని, ఆ సాం ఘిక శర్తులుగా మారవద్దని విద్యార్థులకు సూచించా రు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యం.శ్రీరామ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులను, కుటుంబాలను ఆదుకోవాల్సిన యువతీ, యువకులు మెల్కోవాలని, పౌరులు సైతం మాదకద్రవ్యాలను వాడకూడదని సూచించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.సత్యనారాయణ మాట్లాడుతూ పౌరులుగా మాదక ద్రవ్యాలను అరికట్టాలని, వాటి బారిన పడకుండా ఉండాలని తెలిపారు. డ్రగ్ బారినపడి బానిసలుగా మారకూడదని వివరించారు. తమ కుటుంబాలకు, తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాల్సిన ఇంటి యజమాని మాదకద్రవ్యాలకు బానిసై ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా సర్వస్వం కోల్పో తున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మార్పు కోసం కృషి చేయాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్ వాడకం వల్ల అనారోగ్యం బారినపడి ఆర్థికంగా, శారీరకంగా కృంగి కృశించి పోతున్నారని తెలిపారు. క్యాన్సర్, గుండె, మెదడు సంబంధిత అనారోగ్యాలకు దారి తీస్తాయనీ అన్నారు. ఈగల్ టీం యస్ ఐ బి.హనుమంతు మాట్లాడుతూ విద్యార్థుల్లో వచ్చే మార్పులను తల్లిదం డ్రులు గమనిస్తూ ఉండాలని వ్యసనం అనేది పొగ త్రాగటంతో ప్రారంభమై మద్యం, గంజాయి ఇలా తీవ్రమైన మత్తు పదార్థాల వైపు తీసుకెళ్లి జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ యస్ఐ లు జయనరసింహ, జాకిరహుస్సేన్, నరేష్ , ఎన్ఎస్ ఎస్ పిఓ జి.ఆనంద్ బాబు,సుదర్శన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం శాసన సభ్యులు, పద్మభూ షణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బీసీ కాలనీ నందు క్లస్టర్ కో కన్వీనర్ వి.ఎన్. గంగప్ప ఆధ్వర్యంలో సోమ వారం సూపరిపాలన లో తొలి అడుగు నిర్వహిం చారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీ మెయిన్ రోడ్ సమీపంలో గల టి. చాంద్ భాషా ఇంటి ని 235 బూత్ నందు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, వృద్ధాప్య పింఛన్, అన్నదాత సుఖీభవ పథకాలపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 10వ క్లస్టర్ కో-కన్వీనర్ వివిఎన్ గంగప్ప, 235 బూత్ లో మాజీ మండల కన్వీనర్ గౌరి శంకర్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనా రాయణ యాదవ్, నియోజ కవర్గ కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ నాగరాజు స్వామి, భోగం రామాంజి, సంజీవ రాయని పల్లి ఆంజ నేయులు, భాస్కర్, చంద్రమోహన్, ప్రవీణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొక్కంటి క్రాస్‌లో డబ్బా పెట్టి తూకాలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో చౌకుదానపు డిపో నెంబర్ 17 లో గత 2 నెలలుగా డబ్బాలతో తూకాల వేస్తూ 30 కేజీలకు గాను 27 కేజీలు బియ్యం వచ్చా యని లబ్ధి దారు కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో తక్కువ తూకాలు ఉన్నాయని రేషన్ డీలర్ కు తెలపగా మాకు తక్కువ వస్తున్నాయి, అందుకు మేము కూడా తక్కువే ఇస్తు న్నామంటూ నానా మాటలతో దుర్భాష లాడాన్నారు. మళ్లీ ఈ నెలలో కూడా అదే పరిస్థితి ఏర్పడింద న్నారు. ఉన్నత అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలన్నారు.



## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడీ -5 కేంద్రాలలో సోమ వారం ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు ఐసీడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీదేవి పర్యవే క్షణలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల వారోత్స వాలను వారం రోజుల పాటు నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజే యడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని సూపర్వైజర్ తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తులు కె.వి. రమా, మాధవి, వెంకటమ్మ నాగరత్నమ్మ, రమాదేవి, మంజుల వాణి, సుమియా రాణి, సరస్వతి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సార్!! రైతుల తరపున ఇవే మా కృతజ్ఞతలు

**అన్నదాత సుఖీభవ పథకం అమలుపై**
**వెంకటాపురంలో వినూత్న కార్యక్రమం**
**ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో**
**చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం**
**సరైన సమయంలో రైతుకు ఆర్థిక చేయూతనందించారన్న సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు సార్ ఖరీఫ్ సీజన్ లో సరైన సమయంలో మాకు ఆర్థిక సాయం చేశారంటూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వెంకటాపురంలోని వ్యవసాయక్షేత్రంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వినూత్న కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ పొలంలో రైతులు, మహిళా రైతులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. సీఎం సార్ మీకి కృతజ్ఞతలు అంటూ రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరైన సమయంలో ఆర్థిక చేయూతనందించే విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారన్నారు. దీనిపై అన్ని ప్రాంతాల్లోనూ రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మొదటి విడతగా 7000 రూపాయలు అందించారని.. మరో రెండు విడతల్లో 13 వేల రూపాయల సాయం అందుతుందన్నారు. దేవుడి దయవల్ల ఒక మంచి వర్షం కురిసినా జిల్లా వ్యాప్తంగా పంటల సాగవుతుందని ఆమె అన్నారు. ఇప్పటికే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, డ్రోన్లు, గోకులం షెడ్లు వంటివి ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పటికీ రైతు పక్షపాతిగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ

**- అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు ఉచిత సేవలు**
**-హరీష్ బాబు.**



**శ్రీ సత్యసాయిజిల్లా మేజర్ న్యూస్ ప్రతినిధి:** ధర్మవరం పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయి, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నుండి సింగిరెడ్డిపల్లి కట్ట వరకు రూ.80లక్షలతో నిర్మిస్తున్న డబల్ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ మండల టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అలాగే నాణ్యతగా ఎక్కడా రాజీ లేకుండా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకు రావాలని అధికారులకు, నాయకులకు సూచించారు. అలాగే ఆర్ అండ్ బీ అతిథి గృహం కు సంబంధించిన స్థలం మరియు భవనాన్ని పరిశీలించారు. అలాగే బజ్జీలు, వేరుశనగ కాయల బండ్ల దుకాణ దారులతో మంత్రి ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, దేవా నరసింహప్ప అశ్వార్థరెడ్డి నిమ్మల శ్రీధర్ మాజీ కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, పచ్చ అశోక్, ఉత్తమ రెడ్డి , నిడిమామిడి, సహకార సంఘం చైర్ పర్సన్ లు చందమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్ డైరెక్టర్ నబీ రసూల్, వెంకట రెడ్డి అజ్మతుల్లా, గిరిధ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, వెంకటేష్, కట్టుబడి అంజి, తిరుపాల్, వేణు, జయరామ్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్, సురేష్, మహేంద్ర, అమానుల్లా, రఫీక్, కలిమ్ ఖాన్, గంగంపల్లి సుబహాన్, రోహిత్, రుద్ర, వెంకటేష్, త్యాగరాజు, రమేష్, తిరుపాల్,రవి మోహన్, బూధిలి రవి, విక్రమ్ గౌడ్, మనోహర్, మూర్తి, ఆది యాదవ్, హరి ప్రసాద్, ప్రకాష్, రాజారెడ్డి, కన్నారెడ్డి, వీర మహిళ కావేరితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పి. డి. ఎస్. బియ్యం స్వాధీనం

**- సీతారాం పల్లి క్రాస్ వద్ద ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత... పలువురు అరెస్ట్**
**- ధర్మవరం గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు**



**ధర్మవరంరటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండలంలోని సీతారాం పల్లి క్రాస్ వద్ద సోమవారం ఉదయం ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ధర్మవరం మండలంలోని సీతారాం పల్లి క్రాస్ వద్ద సోమవారం అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని విశ్వసనీయమైన సమాచారం మేరకు రెవెన్యూ అధికారి కేశవ నాయుడు, డిటిసిఎస్ మరియు విఆర్ఓ తో పాటు పోలీసు సిబ్బందితో అక్రమంగా తరలిస్తున్న 341 బ్యాగుల్లో 170. 50 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, బుక్కపట్నం మండలానికి చెందిన గుజ్జుల సతీష్ (డ్రైవర్) సోమందపల్లి కి చెందిన నరేష్, సికె పల్లి కి చెందిన సద్దాంలను అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలియజేశారు. వీరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**- మండల కన్వీనర్ పంపు కొండప్ప**



**రాప్తాడు మేజర్ న్యూస్:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అందిస్తామని తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు . సోమవారం మండల పరిధిలోని బొమ్మపర్తి , బుక్కచెర్ల గ్రామాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో మండల తెదేపా నాయకులు అధికారులను సమన్వయం చేసుకొని మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో నాయకులకు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సమస్యలను అర్జీల రూపంలో అందిస్తే అధికారులతో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు సింగిల్ విండో ప్రెసిడెంట్లు గోపాల్ ,బ్రహ్మానందరెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్టా , రమణ , శ్రీనివాస్, చెన్నయ్య ,గోపాల్ , విశ్వనాథ్ రెడ్డి ,తిరుపతి రెడ్డి , సీనా , రాజశేఖర్ రెడ్డి ,ఉజినప్ప , చిన్న ఓబులేసు, ఎర్రి స్వామి, క్లస్టర్లు నారాయణస్వామి , రాము తదితర తెదేపా నాయకులు అధికారులు పాల్గొన్నారు .

## రామగిరి లో తల్లిపాలు వారోత్సవాల ర్యాలీ...



రామగిరి మేజర్ న్యూస్ : సృష్టిలో తల్లికి మించిన దైవం లేదు అలాగే తల్లిపాలకు మించిన విలువైన ఆహారం ఏదీ లేదని ఐసిడిఎస్ సూపర్వైజర్ లతా కిరణ్ తెలిపారు. సోమవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా రామగిరి లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ,ఎంపీడీవో, హెల్త్ సిబ్బంది ,మహిళా పోలీస్ ,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కోడేకండ్లలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్

**-పాముదుర్తి అగ్రహారం జట్టు విజేత**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** కోడేకండ్ల గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో పాముదుర్తి అగ్రహారం జట్టు శివంపల్లి జట్టుతో తలపడింది. చివరి వరకు హోరాహోరీగా సాగిన ఈ పోరులో పాముదుర్తి అగ్రహారం జట్టు 5 పరుగుల స్వల్ప తేడాతో శివంపల్లిపై విజయం సాధించింది. విజేతగా నిలిచిన పాముదుర్తి అగ్రహారం జట్టుకు రూ. 15,000 నగదు బహుమతితో పాటు విన్నర్స్ కప్‌ను బహుకరించారు. ఈ బహుమతులను ఆంధ్ర మోహన్ నాయుడు చేతుల మీదుగా అందజేశారు. పరాజయం పొందినప్పటికీ శివంపల్లి జట్టు కూడా అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ టోర్నమెంట్ గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా యువకులలో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు వెల్లువెత్తాయి.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండల పరిధిలోని యాదవ్ వీధి సెక్టార్, గొట్లూరు, కునుతూరు సెక్టర్ పరిధిలో అంగన్వాడి కేంద్రాల యందు కలెక్టర్ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని సిడిపిఓ లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని, ఆ తల్లిపాలు బిడ్డకు పూర్తి ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని, ఇది బిడ్డకు మొదటి టీకా అవడంతో పాటు శారీరకంగా, మానసికంగా, బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బిడ్డకు 6 నెలలు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ అరుణ, నాగలక్ష్మి, శ్రీదేవి మరియు అంగన్వాడి టీచర్లు, గర్భవతులు, పిల్లల తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## టీడీపీ బూత్ కో కన్వీనర్ బోయ రఘు మృతికి నివాళులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని వడ్డి వారి వీధిలో కాపురం ఉంటున్న తెలుగుదేశం పార్టీ 234 బూత్ కో-కన్వీనర్ ఆవుల రఘు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే టీడీపీ నాయకులు చాంద్ బాషా, జయ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని తరిమి కొడదాం



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల మండల కేంద్రంలోని పి.హెచ్.సి పరిధిలోని ఓబుల్ రెడ్డి పల్లి హెచ్ డబ్ల్యు సి నందు ఇంటెన్సీ ఫైడ్ టీబీ పైన అవగాహన కల్పించడం జరిగింది. పిహెచ్సి డాక్టర్ అఫ్జాల్ మాట్లాడుతూ రెండు వారాలకి మించి దగ్గు ఉన్నవాళ్లు సాయం త్రం పూట జ్వరం వచ్చిన వారు ఆకలి లేని వాళ్ళు సన్నగా అయిపోతున్న వాళ్ళు దగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడుతున్న వాళ్ళు గళ్ళ పరీక్ష చేయించుకొని టీబీ నిర్ధారణ అయితే వారికి మందులు ఉచితంగా అందజే స్తారని తెలియజేశారు. టీబీ సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడు తూ 60 సంవత్సరాలు పైబడిన వారు మధు మేహ వ్యాధిగ్రస్తులు ధూమపానం చేయు వారు, ఆల్కహాల్ తీసుకునే వారూ పాత టీ బి వ్యాధిగ్రస్తులు మరియు వ్యాధిగ్రస్తుల వారి ఇంటిలో వారు వీరందరూ ముంద స్తుగా గళ్ళ పరీక్షలు చేయించుకుని టీబి లేదని నిర్ధారించు కోవాలి. గళ్ళ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన ఇంటిలో వారికి రోగ్ నుండి వ్యాధి రాకుం డా ప్రివెంటివ్ మెడిసిన్ ఇవ్వడం జరుగు తుంది. అంతేకాకుండా వ్యాధిగ్రస్తుని యొక్క ఖాతాలో పౌష్టిక ఆహారము కొరకు నెలకు 1000 రూపా యలు చొప్పున 6 నెలలు కు 6000 జమ చేస్తారు కాబట్టి ప్రతి ఒక్కరూ సిబ్బందితో సహకరించి ముంద స్తుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి గీత, ఆరోగ్య కార్యకర్త అరుణ, ఆశలు మేరీ, రాధా, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

## ఎంపిడిఓపై ఆగ్రహించిన ఉపాధి కూలీలు



లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మానేంపల్లి పంచాయతీ గౌరీగానిపల్లి ఉపాధి కూలీలు ఎంపీడీవో నరసింహ మూర్తి పై కూలీలు ఆగ్రహించారు. సోమ వారం ఉదయం స్థానిక ఎంపిడిఓ కా ర్యాల యంకు చేరుకుని వారు నిరసన వ్యక్తం చేసారు. మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి సోప్పిట్ పనులు పూర్తిచేసి సుమారు 6 నెలలు గడిచిన బిల్లులు రాలేదని వాపోయారు. అలాగే బంగారు ఆభరణాలు కుదువ పెట్టి పనులకు ఖర్చు పెట్టుకు న్నామని పేర్కొన్నారు. అధికా రులు స్పందిస్తు బిల్లు లు మంజూరుకు ప్రభు త్వంకు నివేదించా మని, బిల్లులు మంజూరైతే మీ అకౌంట్లోకి వేస్తామని సమాధానం ఇచ్చారు.

## నేటి తరానికి కామర్స్ ఎంతో ఉపయోగకరం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఒక దేశం అభివృద్ధిని శాసించే స్థాయికి కామర్స్ విభాగం చేరిందని నేటి తరానికి కామర్స్ ఎంతో ఉపయోగకరమని ఎస్ కె యూనివర్సిటీ పరీక్షల సంచాలకులు వెంకట రమణ పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర విద్యాసంస్థలలో కామర్స్ డేను సోమవారం అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎస్.కె యూనివర్సిటీ పరీక్ష సంచాలకులు వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కామర్స్ యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ,మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, బుక్కపట్నం డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు ఓబులేష్, మంగళకర విద్యాసంస్థల ఏవో జయచంద్ర రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులకు సన్మానం

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పరిగి వేణుగోపాలరావు, మండల అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో సోమవారం పరిగి ప్రెస్ క్లబ్ సభ్యులకు అధ్యక్షులు గిరీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి హరి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసులు ప్రశాంత్ కి సాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రెస్ మిత్రులను సన్మానించడం నేను గర్వంగా ఫీల్ అవుతున్నాను అని అన్నారు. మీడియా సోదరులు ప్రచురించే వార్తలను రాజకీయ కోణాలతో చూడకుండా ఆ వార్తలలో వాస్తవాలను గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి 108మూర్తి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలను అడ్డు కోవాలని ఫిర్యాదు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని సర్వే నెంబరు311 సంబం ధించి కాలువ కట్ట భూమి ఆక్రమణలకు గురవుతున్న కారణంగా ఈ ఆక్రమణ. లను అడ్డుకోవా లని, ప్రభుత్వ భూమిని పూర్తిగా సర్వే చేయించి ఈ భూమిని ప్రభుత్వ అవస రాలకు, ప్రజా ప్రయోజ నాలకు గాని వినియోగిం చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రభుత్వ తాసిల్దార్ వినతిపత్రం సమర్పిం చారు. ఈ ప్రభుత్వ భూమి దాదాపు రెండు ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురవు తూ మధ్యలో రస్తా నిమిత్తం అరడుగు లకు వదలడం చాలా అన్యాయమని, రియ ల్ ఎస్టేట్ వ్యాపారుల ఈ దురాక్రమణలను ఆపాలన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు, పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలి..

**– ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు సుబ్బరాజు గుప్త**



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రస్తుత జీవన విధా నంలో కుటుంబాన్ని ముందుకు నడిపేం దుకు మహిళలు స్వశ క్తి తో ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షు లు సుబ్బరాజు గుప్తా తెలిపారు. మండల కేంద్రంలోని మేదర కాలనీలో సోమవారం ఎకల్ గ్రామో ధాన్ ఫౌండేషన్ ఐ వీడి వారి ఆధ్వర్యం లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రము ఖ న్యాయవాది, ఆర్ఎస్ఎస్ అధ్య క్షులు సుబ్బరాజు గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రము ఖులు మాట్లాడుతూ నేడు మన జీవన విధానములో ఎన్నో మార్పులు వస్తున్నా యని, పూర్వం ఉమ్మడి కుటుంబం వలన కుటుంబం ఎం తో సౌఖ్యంగా పద్ధతి గా సమాజం దేశం పట్ల అంకితభావంతో ఉండేవారని తెలి పారు. నేడు ఉరుకులు పరుగులు మధ్య జీవితాన్ని గడిపి ఆరోగ్య సూత్రాలను పక్కనపెట్టి అనా రోగ్యంగా జీవిస్తున్నా రని వివరించారు. నేడు సమాజంలో అధిక ప్రాధాన్యత.టీవీ మొబైల్ ఫోన్ల వలన ఎంతో కొంత మంచి జరిగినా వాటి ద్వారా చిన్న వయసులోనే మానసిక రుగ్మతులకు గురి అయ్యి బద్ధక స్తులుగా తయారవు తున్నారన్నారు. మనజీవన విధానంలో మార్పు వస్తే మానసి కంగా దృఢంగా ఉంటా రని వారు తెలిపారు. ఈ కుట్టి శిక్షణ కేంద్రం 20 మందికి కలిపి మూడు నెలలు ఉంటుందని వీరికి ప్రశంస పత్రాలతో పాటు కుట్టు శిక్షణకు కావలసిన వస్తు సామాగ్రిని అందిం చినట్లు తెలిపారు. ఈ కుట్టు శిక్షణ వలన మహిళలు కుటుం బాన్ని పోషించే కునేం దుకు వారి కాళ్ళ పైన వాళ్ళు నిలబడగలు గుతారని ఎవరికైనా ఆధారపడకుండా దోహదపడుతుందన్నారు. ఈ కుట్టు శిక్షణ మూడు నెలలు 20 మంది చొప్పున గ్రూపులుగా ఏర్పాటు చేసి కొనసాగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల మహిళలు సద్విని ఏం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి ఐవీడి అధ్య క్షులు, ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, బి శ్రీరాములు, కోఆర్డినేటర్ కే శ్రీనాథ్ సిటీయల్ ట్రైనర్ బి కవిత, డబ్ల్యు ఈ సి ట్రైనర్ పి. అంజ నమ్మ, సబ్ సెంటర్ ట్రైనర్, ఆర్ ఎస్ ఎస్ అంచల్ మహిళలు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోస 79811 68356 నెంబర్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చనన్నారు.

# కరాటేలో జాతీయ స్థాయిలో కదిరి విద్యార్థుల ప్రతిభ



కదిరి, మేజర్ న్యూస్: బెంగళూరులో సీఎంఎ గ్రాండ్ కన్వర్టర్ ఫంక్షన్ హాల్ మునీర్ భాష నిర్వహించిన జాతీ యస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కదిరి విద్యా ర్థులు 9 మంది ( కటాస్) విభాగంలో పాల్గొని విజయభేరి మో. ఏడు మంది విద్యార్థులు బంగారు పతకాలని సాధించగా, ఇద్దరు విద్యార్థులు సిల్వర్ మెడల్స్ ని సాధించారు. వీరిలో మహమ్మద్ అసద్. హానిక రాయల్, భవ్య, అనస్, చైత్ర శ్రీ, మొహమ్మద్ మునాఫ్, భవిష్య. గోల్డ్ మెడల్ సాధించగా అయిషా, ఇషిత, సిల్వర్ మెడల్ సాధించారు. సత్య సాయి జిల్లా కియో జపాన్ షోటో ఖాన్ ప్రెసిడెంట్ మాస్టర్ అక్బర్ అలీ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచి కరాటే సాధన చేస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని,వాళ్లలో రోగ నిరోధక శక్తి పెరుగుతుం దని ఏదైనా సాధించగలం అనే దృఢ సంకల్పం ఏర్పడుతుందని తెలిపారు. కరాటే బాక్సింగ్ లాంటి స్కూల్ గేమ్స్ నిర్వహించే ఎస్ జి ఎఫ్ పోటీల్లో పాల్గొంటే విద్యార్థులకు శ్రీ పర్సెంట్ స్పోర్ట్స్ కోట సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ కరాటే బాక్సింగ్ లాంటి గేమ్స్ ని నేర్చుకోవాలని తెలిపారు కరాటే మాస్టర్ అక్బర్ అలీని తల్లిదండ్రులు అభినందించారు.

## బిసలమనేపల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

లేపాక్షి, మేజర్ న్యూస్ :లేపాక్షి మండల పరిధిలోని బిసలమ నేపల్లి పంచాయతీ అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు సిడిపిఓ వరల క్ష్మి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ శ్రీలక్ష్మి అంగన్వాడి, కార్య కర్తలు పాల్గొని కార్య క్రమం నిర్వహించారు. అలాగే సి డి పి ఓ, సూపర్వైజర్ మాట్లా డుతూ ప్రపంచ తల్లిపాలు వారోత్సవా లను వారం రోజులు పాటు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప, ఏ ఇతర ద్రవ పదార్థాలు తాగించకూడదని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి యొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రు పాలు) అమృ తం లాంటిదని, వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోష కాలు లభిస్తాయని, తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడుకు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో ఉన్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలలో ఉండ వని స్పష్టం చేశారు, మరి ముఖ్యంగా తల్లి పాలు శిశువును న్యూ మోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాద కరమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తా యని తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ మాలక్క అంగన్వాడి సిబ్బంది తల్లులు, గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవంపై ర్యాలీ



తలుపుల, మేజర్ న్యూస్:మండల పరిధిలోని పెద్దన్నవారి పల్లి అంగ న్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరం అంటూ గ్రామాల నందు నినాదాలు చేశారు. తల్లులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అప్పుడే జన్మించిన పిల్లల కు తూచా తప్పకుండా ముర్రుపాలు తాగిం చాలన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అలివేలమ్మ మాట్లా డుతూ తల్లిపాలు తాగితే చిన్న పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుం దన్నారు. తల్లులకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ పరిరక్షణ అందరి బాధ్యత



పామిడి, మేజర్ న్యూస్: రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్నాయక్ పేర్కొన్నారు. స్థానిక తహసీ ల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆర్డీటీ సంస్థకు ఎఫ్సీఆర్‌ఏను పునరుద్ధరించా లని డిమాండ్ చేస్తూ సేవ్ ఆర్డీటీ నినాదంతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఆర్డీటీ ఎఫ్సీఆర్ఎస్ను పునరుద్ధరించాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### – జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** విద్యార్థుల సమగ్ర వికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అన్నారు. సోమవారం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్, పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాల యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 2025 -26 విద్యా సంవత్స రానికి తరగతుల ప్రారం భోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. చేతన్ ముఖ్య అతిథిగా హాజరై తరగతులను ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం కేంద్రీయ విద్యా లయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమ విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా భాషాపరంగా, అభ్యా సపరంగా వారిని సమానంగా తీర్చిదిద్దే ప్రయత్నం కొనసాగు



తోందన్నారు. మన ప్రాంతానికి ప్రత్యేకించి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య అవసరం ఉంది. గ్లోబల్ స్థాయిలో ఎదగాలంటే భాషా సామర్థ్యం తప్పనిసరి. అయితే, అదే సమ యంలో తమ మాతృ భాష తెలుగు మీద గౌరవం కోల్పోకుండా, రెండు భాషల్లోనూ చక్కటి ప్రావీణ్యం పెంపొందించేందుకు పాఠశాలలోని అధ్యా పకులు కృషి చేయా లన్నారు. పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులు, బోధన సిబ్బంది మధ్య పరస్పర అవగాహన పెరుగుతుంది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి అవసర మైన చర్యలు తీసుకోవడంలో సమాజం మొత్తం భాగస్వామిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గతంలో జాతీయ రహదారి పక్కన కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించా మని, అయితే విద్యార్థుల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకుని నాసిన్ వెనుక వైపు భూమిని కేటాయించి ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ హైవే ప్రక్కన ఉండే విద్యా సంస్థల కోసం భద్రతా చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో రాణించ డానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాల న్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపా ధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో.. ఇంటి వద్ద తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్ర మంలో నాసిన్ జాయింట్ డైరెక్టర్ డి.సత్య దివ్య రమ్య, డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాల య ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, గోరంట్ల తహశీల్దార్ మారుతి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 23 మందిని సన్మానించిన ఎస్పీ

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** నిరుద్యోగ అభ్యర్థులకు చేయూత అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ ,డిజిటల్ లైబ్రరీ, సదరు లైబ్రరీలో... ప్రిపేర్ అయిన వారిలో 23 మంది అభ్యర్థులకు ఇటీవల వెలువడిన ఫలితాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి... ఇందులో 13 మందికి సివిల్, 10 మందికి ఏపీఎస్పీ విభాగాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి వీరందర్నీ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్ కు పిలిపించి 23 మందిని శాలువాకప్పి సన్మానించారు. వీరిలో పోలీసు పిల్లలు, రైతు బిడ్డలు ఉన్నారు. కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీ ఎలా ఉపయోగపడింది... ఈవెంట్స్ కోసం జిల్లా పోలీసుశాఖ ఉచితంగా ఇచ్చిన తర్ఫీదు ఎలా దోహదపడిందో ఎస్పీ, అడిగి తెలుసుకున్నారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు



రావడానికి సహాయపడిన జిల్లా ఎస్పీ కి కూడా ఉద్యోగాలు సాధించిన 23 మంది అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## వివిలేకరులు కావలెను


విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు


## సకాలంలో ఫిర్యాదులను పరిష్కారం చూపండి

### – జిల్లా ఎస్పీ .జగదీష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో అధికారులు మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని జగదీష్ , ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం “ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక”లో జిల్లా ఎస్పీ 83 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష...

### – ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు – 2025ను ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు – 2025 పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.



## కూటమి నేతల ఎన్నికల హామీలు ఏమయ్యాయి?

### – మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు.నగర పరిధిలోని 19వ డివిజన్‌లో మేయర్ మహమ్మద్ వసీం బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ సంద ర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎన్నికలపుడు సూ పర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ మ్యానిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పూర్తిగా ఎగరగొట్టి రెండో యేడాది అరకొరగా అమలు చేస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళ్తుంటే వైసీపీ హయాంలోనే తమకు సంక్షేమ పథకాలు బాగా అందేవని,రెట్టింపు పథకాలు ఇస్తా మని కూటమి నేతలు చెపితే ఓటువేసి మోసపోయామని ప్రజలు చెపుతున్నారన్నారు .నగరంలో సైతం గతంలో ఎన్నడూ లేని రీతిలో 19వ డివిజన్ పరిధిలో వైసీపీ హయాంలో రూ. 1.20కోట్ల వ్యయం చేసి రోడ్డు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమం లో కార్పొరేటర్ కమల్ భూషణ్,వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఏకేఎస్ ఫయాజ్,అనుదీప్ రెడ్డి నాయకులు షేక్ జావిద్, రామచంద్ర, షాను, కుమార్, సాయి, శివారెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పెద్దవడుగూరు సమీపంలోని శిరిడి సాయి ఆలయం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు చిట్టూరు చెందిన తరుణ్ హరీష్ అనే బిటెక్ విద్యార్థులు సొంత పనులు నిమిత్తం పెద్దవడుగూరుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఎదురుగా వచ్చిన ఇసుక టిప్పర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు వీరిని చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





# పిల్లల కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్

**– ప్రజల కోసం ప్రజలతో కలిసి పని చేయడమే మా ధ్యేయం!.**
**–హరీష్ బాబు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని ఎల్‌సికే పురం భవిత్ సెంటర్ లో నేడు అఖిల భారతీయ సమాగం (ఎం ఈ పి) 5వ వార్షికోత్సవం సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరానికి ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం వైద్య నిర్ధారణ శిబిరం (మెడికల్ అసెస్మెంట్ క్యాంపు) ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో, అన్ని వర్గాల వారికి సమాన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంప్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించి, భవిష్యత్తులో తగిన విధంగా సహాయ పరికరాలు, విద్యా వనరులు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయబడ్డాయి. జిల్లా విద్యాశాఖ, సమితి సభ్యులు మరియు నిపుణులైన వైద్య బృందాలు కలిసి ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... ట్రాన్స్పుర్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, విద్యా-ఆరోగ్య సంబంధిత ప్రయోజనాలు అందిస్తూ పిల్లల భవిష్యత్తును వెలిగించేందుకు అనేక కార్యాచరణలు చేపడుతున్నామన్నారు. అలాగే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరుగుతోంది. అంతే కాకుండా మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చెందుతోందన్నారు. మంత్రి తరఫున పిల్లలకు మనస్ఫూర్తిగా ఆశీర్వచనాలు తెలుపుతున్నానన్నారు. ఎవరికి ఎటువంటి సహాయం అవసరమైనా మా ఎన్డీఏ కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ఈ మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ద్వారా అర్హులైన విద్యార్థులకు సకాలంలో అవసరమైన సహాయాలు, మద్దతులు అందించేందుకు ప్రభుత్వం, సంస్థలు కట్టుబడి ఉన్నాయని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, ధర్మవరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్, ఏ.పీ.సి. దేవరాజ్, సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్ బాబు, ప్రాథమిక మున్సిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జే నాగప్ప, భవిత్ సెంటర్ సిబ్బంది, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆగస్టు 3వ తేదీన బెంగళూరులోని కదుగొండనహళ్లి లో సీనియర్ గ్రాండ్ కన్వెన్షన్ వేదికగా జరిగిన నేషనల్ కరాటే చాంపియన్ షిప్ లో 10 రాష్ట్రాల నుండి 2000మంది శిక్షకులు పాల్గొన్నారు. ఇందులో 50 కేజీల విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సర విద్యార్థిని జి నవ్యశ్రీ కట మరియు కుమితే విభాగంలో గోల్డ్ మెడల్, రిఫరీ మెమెంటో, ప్రశంసాపత్రం సాధించింది. జి నవ్యశ్రీ ని కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, కోచ్ ఇనాయత్ భాష అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ అమ్మాయిలకు కరాటేలో శిక్షణ వారికి స్వీయరక్షణ అని మరియు ప్రస్తుత సమాజంలో ఆడ పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ కరాటే లాంటి శిక్షణను నేర్చుకుంటే వారికి స్వీయ రక్షణ గా ఉపయోగపడుతుందని అంతే కాకుండా స్పోర్ట్స్ కోటాలో 3 శాతము రిజర్వేషన్ ఉండడం వల్ల విద్యార్థినిల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు ఆత్మవిశ్వాసంతో ఉండేందుకు కరాటే ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇలాంటి వేల మంది శిక్షకులను ఎన్నో సంవత్సరాలుగా తయారుచేస్తున్న కోచ్ ఇనాయత్ భాషని, కరాటేను ప్రోత్సహిస్తున్న నవ్యశ్రీ తల్లి దండ్రులైన రంగనాయకులు, ప్రమీలను కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున అభినందించారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మీ సమస్య మా బాధ్యత

**- మల్లా కాలవ దర్శనమల గ్రీవెన్స్ లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టిడిపి నేతలు**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో మండల పరిధిలోని మల్లా కాలవ, తుంపర్తి నడిమిగడ్డపల్లి గ్రామాల్లో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను విచ్ఛిన్నం చేసి పాలన సాగించారని మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు అర్జీలు రూపంలో సమస్యలను చెబుతున్నారని అన్నారు ప్రతి గ్రామం నుంచి వచ్చిన అర్జీలను పరిటాల శ్రీరామ్ ద్వారా చర్చించి ఆయా శాఖ అధికారులతో సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. దాదాపు రెండు పంచాయతీల నుంచి 230 వరకు హద్దులు వచ్చాయని అన్నారు కొన్ని సమస్యలను అక్కడికక్కడే సచివాలయ ఉద్యోగుల ద్వారా పరిష్కరించారు ఈ కార్యక్రమంలో గొట్లూరు శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి విజయసారథి ,విజయ్ చౌదరి ,భాస్కర్ చౌదరి ,జంగం నరసింహులు,అమరా సుధాకర్, ఐటీడీపీ రాము,అనిల్, తుంపర్తి నాగిరెడ్డి ,నారాయణరెడ్డి, జనార్ధన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,సంజీవ రాయుడు, సూర్యనారాయణ, అమరా రవి ,ఆదినారాయణ , బిల్వం పల్లి బాబు, నారాయణస్వామి, శ్రీనివాసులు, మహేష్, పవన్ కుమార్, చెన్నప్ప, నారాయణస్వామి ,తదితరులు పాల్గొన్నారు

# కేఎస్ఎన్ మహిళ డిగ్రీ కళాశాల ఫలితాలు విడుదల



అనంతపురం విద్య మేజర్ న్యూస్. కె ఎస్ ఎన్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం సెకండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిఏ బీకాం బీఎస్సీ విద్యార్థులు మంచి మార్కులను సాధించడం జరిగిందని తెలిపారు.

## రామగిరి మండల విద్యాశాఖ అధికారిగా1గా బాధ్యతలు తీసుకున్న వెంకటేశ్వర ప్రకాష్..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం నూతన విద్యాశాఖ అధికారి 1 గా వెంకటేశ్వర ప్రకాష్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ధర్మవరం నుంచి రామగిరి కి వచ్చారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తాను అని, పదవ తరగతిలో మంచి ఫలితాలను తీసుకొచ్చేందుకు బాధ్యతగా పనిచేస్తానని నూతన ఎంఈఓ వెంకటేశ్వర ప్రకాష్ తెలిపారు. నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న వెంకటేశ్వర ప్రకాష్ కు మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసులు మరియు ఎంఆర్సి సిబ్బంది, సీఆర్పీలు అభినందనలు తెలియజేశారు.

## బత్తలపల్లిలో ఇద్దరు కానిస్టేబుల్ ఎంపిక



**బత్తలపల్లి మేజర్ న్యూస్** :మండలంలో ఇద్దరు యువకులు కానిస్టేబుల్ గా ఏం పిక అయ్యారు.పోట్లమర్రికి చెందిన ఆంజినేయులు కుమారుడు మదుసూదన్ కానిస్టేబుల్ ఉద్యోగానికి పోటి పరిక్షలు రాశాడు అందులో 132 మార్కులు సాదించి సివిల్ కానిస్టేబుల్గా ఏంపిక అయ్యరు. తల్లిదండ్రులు పడే కష్టన్ని చూసి కసితో చదివి పోటి పరిక్షలలో రాసి ఉద్యోగం సాదించానన్నరు. గంటాపురం గ్రామానికి ఓసికేరప్ప, యల్లమ్మ కుమారుడు కేశవయ్య 124 మార్కులు సాదించి ఏపిఎస్పి కానిస్టేబుల్గా ఏంపిక అయ్యడు. తల్లిదండ్రులు పడుతున్న కష్టపడి చదివించారు వారి ఆశయలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ప్రబుత్వ ఉద్యోగం సాదించానన్నరు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- ప్రిన్సిపాల్ హర్షవర్ధన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కల్పన అనేది ఒక వరం లాంటిది అని, అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 నుండి 2025 వరకు డిగ్రీ/బిటెక్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఆగస్టు 18, 19వ తేదీలలో కళాశాల నందు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, ఇందులో ఫిన్ ఇన్ఫోకాం, పలు కంపెనీలు పాల్గొంటున్నారని, 1.8 లక్షల నుండి 3.8 లక్షల మధ్యన ప్యాకేజీ అందిస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళా కోసం ఇండక్షన్ క్లాసెస్ కూడా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 11, 12 మరియు 13వ తేదీలలో హైదరాబాద్ నుండి కంపెనీ ప్రతినిధులు వచ్చి కళాశాల నందు ఉచిత ట్రైనింగ్ ఇస్తారని తెలిపారు. కావున విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు శ్రీనివాసులు, జయకృష్ణ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానాలు స్వీకరించుటలో ప్రథమ స్థానంలో రెడ్ క్రాస్ సంస్థ

**- డాక్టర్ నరసింహులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలలో నేత్రదానాల స్వీకరించుటలో ధర్మవరం రెడ్ క్రాస్ సంస్థ ప్రథమ స్థానంలో కలదని సీనియర్ రెడ్ క్రాస్ సంస్థ డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా రేగాటిపల్లి రోడ్డు బోనాల శివయ్య తండ్రి మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ వారు అవగాహన కల్పించడంతో అనంతపురం రెడ్ క్రాస్ డొనేషన్ సెంటర్ వారు స్వయంగా ధర్మవరానికి వచ్చి నేత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నాగభూషణం, బండారు చలం, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో పల్లకి సేవ



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు సోమవారం రాత్రి 7.00 గంటలకు ఉయ్యాలోత్సవం పల్లకి సేవ ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం శివ భక్తాదుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ వంటి కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. పల్లకిసేవ ఉత్సవానికి ఉభయ సేవకర్తలుగా చింతా భాస్కర్ రెడ్డి వీరి ధర్మపత్ని సౌభాగ్యమ్మ వీరి కుమారుడు సౌమిత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. పట్టణంలోని అమ్మవారి స్వామి వారి యావన్మంది భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వహకులు కోరారు. ఉత్సవానికి హాజరయ్యే భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడానికి దేవాలయ శివ భక్తాదులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# పీఏబీఆర్‌కు 11 టీఎంసీల నీటిని అందించాలి..

**సిపిఐ జిల్లా కార్యదర్శి. సీ జాఫర్ డిమాండ్.**



కూడేరు మేజర్ న్యూస్:-పి.ఎ.బీ. ఆర్. డ్యాం యందు 11 టీఎంసీలతో నీటితో నింపి ఉమ్మడి జిల్లాలోని 49 చెరువులకు నీళు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్.సిపిఐ జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు బి కేశవరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం కూడేరులో సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూపి ఏ బీ.ఆర్ ద్వారా చెరువులు నింపడమే కాక చివరిఆయకట్టువరకు కూడా నీటిని అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.హంద్రీనీవా ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలలోని ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు తాగునీరు ఇచ్చేటువంటి మహత్తరమైన పథకం కాలువను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలి,లైనింగ్ పనులు ఆపి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలి, కెనాల్ కాలువల యందు పిచ్చి మొక్కలు వేపగా పెరగడంతో చివరి ఆయకట్టుకువరకు నీళ్లు అందే పరిస్థితి లేదన్నారు.కాలువ పరిస్థితి చాలాఅధ్వానంగా తయారయిందనిహంద్రీనీవా కాలువ ఉన్నా కూడా పంట కాలువలు లేక రైతులు ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకోసం హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కులకు పెంచి. 40 టీఎంసీల నికరజలాలను ఉమ్మడి జిల్లాలోని 3,45,000 ఎకరాలకు సాగు త్రాగునీరు అందించాలని దీనివలన చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో బోరుబావులు ఊట చెరువులు యందు నీరు పుష్కలంగా ఉండే అవకాశం ఉంటుందని వారన్నారు.హంద్రీనీవా కాలువ వెడల్పుచేసే లైనింగ్ పనులు చేపట్టాలన్నారు ఖరీఫ్ సాగు ప్రారంభమై మూడు నెలలు దాటిపోతున్న ఇంతవరకు 3 లక్షల 39 వేల హెక్టార్ల సాగుకు అవకాశమున్న కేవలం 64,0105 హెక్టార్ల మాత్రమే రైతులు సాగు చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని 20 వేల రూపాయలు ఒకే విడతలో జమచేయాలన్నారు. ఎన్నికల ముందు ఒకే విడుదల జమ చేస్తారని హామీ ఇచ్చారనిఅది మాత్రం జరగలేదన్నారు,కేవలం మోడీతో కలిపి 5000 జమ చేసి 7వేల రూపాయలను రైతులకు అందజేశారు అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించము అని ఎన్నికల సమయంలో తెలియజేసి నేడు బిగిస్తున్నారన్నారు.స్మార్ట్ మీటర్లు బిగింపును రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి తెలియజేశారు. ఐదవ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల జిల్లా కార్యాలయంలో విద్యుత్ సబ్స్టేషన్ల ముందు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగుసంగప్ప. సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, మండల సహాయ కార్యదర్శి మలరాయుడు, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు,వెంకటేశులు తదితరులు విలేకరుల సమావేశం యందు పాల్గొన్నారు.

# పనిచేయని సెల్ ఫోన్లు..
# మాకొద్దు.. మాకొద్దు

**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్)** చెన్నేకొత్తపల్లి ఐ సిడిఎస్ కార్యాలయం పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్స్ అందరూ కార్యాలయానికి చేరుకొని పనిచేయని మొబైల్స్ ను ఐసిడిఎస్ అధికారులకు అప్పజెప్పడం జరిగింది . ఈ కార్యక్రమమం లో %జ×ఖ% నాయకులు లింగన్న మాట్లాడుతూ అంగన్వాడీలకి 2022లో ఫోన్ ఇచ్చారు. 90% ఫోన్లు చెడిపోయింది. యాపులకు నిర్వహణకు కావలసిన నెట్ స్పీడ్ ఇవ్వలేదు. ఎటువంటి ట్రైనింగు లేదు. గ్రామాల్లో మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అసలు సిగ్నలే ఉండదు. కానీ లబ్దిదారుల రిజిస్ట్రేషన్, సరుకుల పంపిణీ, మొత్తం ఆన్లైన్ ద్వారానే జరగాలని అధికారులు పెట్టే ఒత్తిడితో ప్రీస్కూల్ దెబ్బతింటుంది. దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ సెంటర్ కి వచ్చే లబ్ధిదారులు, పిల్లలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. కావున, లబ్దిదారులకు గతంలో వలె సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వాలని, అంగన్వాడీలకు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ టీచర్లు కు, హెల్పర్లకు, మినీ టీచర్లు కు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఫేస్ యాప్ రద్దుచేయాలి. సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు ఇవ్వాలని, ఒక్క యాప్ మాత్రమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ లక్ష్యం పేదగర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారం, ఆరోగ్యం, విద్య అందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలు పిల్లలకు అందిస్తున్న సరుకులు పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్ ద్వారానే ఇవ్వాలని నిర్ణయించారు. బియ్యం పప్పు ఆయిల్, గుడ్లు కిట్లు ఈసరుకులు అన్నీ ఒక్కసారిగా రావడం లేదు. ఓటీపీ ద్వారా ఈ కేవైసీ చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. లబ్ధిదారులు సరుకులు తీసుకోవడానికి వచ్చినప్పుడు ఫోన్లు పనిచేయక పోవడం, నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడంతో వారు విసిగిపోతున్నారు రెండు మూడు గంటలకు కూర్చొని సరుకులున్న ఇవ్వలేని పరిస్థితిలో లబ్ధిదారులు, అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారు.

1. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని.
2. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇవ్వాలని.
3. గ్రాట్యూటీ జీఓను మార్పు చేయాలని.
4. టిఎ బిల్లుల జీఓ అమలుచేయాలని.

5 హెల్పర్ల ప్రమోషన్లకు గైడ్లైన్స్ రూపొందించాలని డిమాండ్ చేశారు. మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడం, అనుబంధ పోషకాహారం అందించడం, ఫ్రీ స్కూల్ విద్య అందించడం కోసం అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం %ఖీ=చా% పెట్టి లబ్ధిదారులకు ఆహారం అందకుండా సెంటర్లకు మరింత దూరం చేసే పని ప్రభుత్వం వేగవంతం చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నెకొత్తపల్లి, కనగానపల్లి,రామగిరి అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

# నేషనల్ లెవెల్ మానిటర్ టీం జిల్లాలో పర్యటన..

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన చేయనుందని తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి విజయగాథల వివరాలను వారికి తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, మండల, గ్రామ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయస్థాయి మానిటర్ టీంకి సహకారం అందించాలన్నారు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆస్వాస్ యోజన (గ్రామీన్), జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం , దయాల్ అంతోదయ యోజన - , ప్రధానమంత్రి గ్రామ సరోవరం పథకం , పార్లమెంట్ ఆదర్శ గ్రామ యోజన , ప్రధానమంత్రి వ్యవసాయ సంజయ్ పథకం వాటర్ షెడ్ అభివృద్ధి , డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల సర్వే మరియు మ్యాపింగ్ పథకాలను నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యవేక్షణ చేయనుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జిల్లాలో పర్యటన ముగించుకుని క్షేత్రస్థాయిలో వారు గమనించిన విషయాలు, అంశాల గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారు.

## యువత మేలుకో...
## ఉత్తమ భవిష్యత్ అంది పుచ్చుకో!!

- మారకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాల్సిన బాధ్యత విద్యార్థులదే...
- కళాశాల ప్రిన్సిపాల్ వై. ప్రశాంతి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వ్యక్తి జీవితాలను దుర్భర ంగా మారుస్తాయి. మాదక ద్రవ్యా లు అయిన గంజాయి, కొకైన్, హెరాయిన్ మరియు నాటు సారా మొదలైన వాటివల్ల కలుగు దుష్పరిణామాల గురించి ధర్మవ రం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం అలాగే వాటివల్ల కలుగు నష్టాలే అధికంగా ఉన్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. అందుకే దేశ భవిష్యత్తును క్రుంగ తీసే ఈ మాదక ద్రవ్యాలను పగడ్బందీగా అరికట్టాల్సిన బాధ్యత విద్యార్థులదేనని, మనదేశంలో ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే విషయంగా ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలపడమైనది. చట్ట విరుద్ధమైన మందులను వినియోగించబోమని, ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని తెలపడమైనది. అందుకే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కళాశాల ప్రిన్సిపాల్ వై. ప్రశాంతి, ఎక్సైజ్ సబ్ %-% ఇన్స్పెక్టర్ కె.నాగరాజు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి. కుల్లాయిరెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా ప్లీనరీ సమావేశాలు




శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా కేంద్ర సమావేశాలు నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో ఏర్పాటు చేయాలని,నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రహరీ గోడలు లేని పాఠశాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని తెలిపారు.శింగనమల నియోజకవర్గంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు...

**-ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**




అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా గడువుతీరక ముందే సకాలంలో, ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జీరో పావర్టీ పి4కి సంబంధించి మార్గదర్శుల గుర్తింపును వేగవంతం చేయాలని, ఇందులో వెనుకబడిన ఆయా మండలాల అధికారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకురావాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

# ఎస్పీ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాధితుడు

## వెంటనే స్పందించి కాపాడిన పోలీసు సిబ్బంది.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రెడ్డిపల్లికి చెందిన బాలకృష్ణ, చేసిన 15 లక్షలు అప్పులు తీర్చలేక జిల్లా పోలీసులను, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో, ఫిర్యాదు చేశాడు, పోలీసు అధికారులు, ఎందుకు అప్పులు చేశావని, ప్రశ్నించగా తనను ఎక్కడ అప్పుల వాళ్ళు ఇబ్బంది పెడతారు అనే అనుమానంతో జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పనట్టు రెడ్డిపల్లి బాలకృష్ణ, తెలియజేశారు. వివరాల్లోకి వెళితే.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటీషన్ పై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించినా,, ఆత్మహత్యా ప్రయత్నం చేసిన ఆటో డ్రైవర్ తన అవసరాలకు చేసుకున్న అప్పులు తీర్చుకోలేక బెదిరింపు ధోరణితో ఈ అఘాయిత్యానికి యత్నించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి అనంతపురం టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ యాదవ్.

బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ బాలకృష్ణ స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి సోమవారం ఉదయం వెళ్లారు. తనకు అప్పులు అధికంగా ఉన్నాయని... ఋణదాతలు కట్టమని వేదిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటీషన్ అందజేశారు సదరు పిటీషన్ పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తు బుక్కరాయ సముద్రం సి.ఐ కు మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు.

స్పందన కార్యక్రమంలోనే ...రుణదాతలను పిలిపించి అక్కడికక్కడే పరిష్కారం చేయాలని బాలకృష్ణ డిమాండ్ చేయడమే కాకుండా బెదిరింపు ధోరణితో పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న పెట్రోల్ శరీరంపై చల్లుకుని డిపిఓ ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేశాడు. అక్కడే వివిధ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది గమనించి అతనిని అడ్డుకుని సురక్షితం చేశారు ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని... చట్టపరిధిలో మాత్రమే పరిష్కరించుకోవడానికి ప్రయత్నం చేయాలని సి.ఐ సూచించారు. ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన బాలకృష్ణపై కేసు నమోదు చేశామన్నారు.

# అన్నదాన సత్రంలో నూతన భోజనం శాల భవనం ప్రారంభం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ దుర్గా వీరభద్ర పాప నేశ్వర ఆలయ సమీ పంలోని అన్నదాన సత్రంలో సోమవారం నూతనంగా నిర్మించిన భోజన శాల ప్రారంభం భక్తజన సందోహం మధ్య ఉదయం నాలు గు గంటల నుండి అర్చకులు సునీల్ శర్మ, వేద పండితులు శాంతి హెూమం నిర్వ హించారు. చిక్క బళ్లాపురానికి చెందిన దాత నారాయణప్ప రూ.10 లక్షల వ్యయం తో భోజన శాల నిర్మించారు. డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా శాంతి హెూమం చేపట్టారు. అనంతరం పూర్ణా హుతి కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అన్నదాన సత్రం నందు భక్తులకు పర్యా టకులకు అన్నదానం చేశారు. ఈ కార్య క్రమంలో నారాయ ణప్ప కుటుంబ సభ్యులు, అన్నదాన కమిటీ సభ్యులు స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, అంజన్ రెడ్డి, తో పాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి ట్రాక్టర్‌తో తరలిరండి

## – సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



అమరాపురం మేజర్ న్యూస్ : మడకశిరలో స్థానిక ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు నిర్వహించే చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి మండలంలోని కూటమి కుటుంబ సభ్యులు రైతులు ప్రత్యేక ట్రాక్టర్ల ద్వారా తరలి వెళ్లాలని అమరాపురం మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ తెలిపారు. మడకశిరలో నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు అమరాపురం మండల రైతులు కూటమి కుటుంబ సభ్యులు రైతులు తమ తమ ట్రాక్టర్లతో మడకశిరలో జరుగు చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి ట్రాక్టర్ ర్యాలీకి విధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్లు జడ్పిటిసిలు సింగల్ విండో డైరెక్టర్లు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ కన్వీనర్ అనుబంధ సంఘాల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు డీలర్లు , ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో రావాలని మనవి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ తెల్ల చొక్కా , తెల్ల పంచ ఆకుపచ్చ రుమాలు ధరించి రావాలని వారు కోరారు.

# జిల్లా స్థాయిలో క్యాన్సర్ వ్యాధిపై శిక్షణ

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఈరోజు తేదీన (04-08-2024) క్యాన్సర్ వ్యాధులపై జిల్లా స్థాయి అవగాహన శిక్షణా కార్యక్రమం రెండు జిల్లాకు చెందిన సెకండరీ హెల్త్ సేవలలో పనిచేస్తున్న గైనకాలజీ, ఇతర నిపుణులైన వైద్యులకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. ఈ.బి. దేవి గారు ప్రారంభించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. షారన్ సోనియా గారు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. అత్మారాం గారు, వైస్ ప్రిన్సిపల్ డా. టీ. మధుసూదన్ గారు, ఈఎన్టీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డా. రాజేశ్ గారు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. నారాయణస్వామి గారు, నోడల్ ఆఫీసర్లు సెకండరీ హెల్త్ డాక్టర్ మిథున్ రాకేష్ డా. గీత , అనంతపురం, డా. యశోద గారు , డాక్టర్ నరేష్– బాలాజీ నాయక్ ఎపిడమాలజిస్ట్ పుట్టపర్తి జిల్లా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్జరీ, రేడియాలజీ, పాథాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల నుండి నిపుణులు డాక్టర్ మనోరంజన్ రెడ్డి , డాక్టర్ చైతన్య తమ తమ ప్రత్యేక ప్రజెంటేషన్లను సమర్పించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థి



డా. కె. రాజేంద్ర గారు ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే నూరా హెల్త్ ప్రతినిధి మిస్టర్ శివ పాల్గొన్నారు. కార్యక్రమ సిబ్బంది ప్రేమ్ బాబు, కిషోర్, శ్రీరాములు, మౌనిక, శశికలలు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అసంక్రమిత వ్యాధుల గుర్తింపు ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధుల , నిర్వహణ, ఇంటింటి సమగ్ర సర్వే విధానాలపై వైద్యులకు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు నోటి క్యాన్సర్ రొమ్ము , గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ ల పై హాన్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా అవగాహన కల్పించడంతో పాటు, వారికి మౌలిక వైద్య సేవల నైపుణ్యాలను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశంగా నిర్వహించబడింది.

# వర్షం కోసం అయ్యప్ప విగ్రహానికి జలాభిషేకం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండా లని, గ్రామీణ ప్రాంతా లు నిత్య కళ్యాణం పచ్చ తోరణాలుగా వర్ధిల్లాలని ప్రార్ధిస్తూ సోమవారం మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో స్వామి వారి విగ్రహానికి భక్తిశ్ర ద్ధలతో 101 బిందెల తో జలాభిషేకం పూజలు నిర్వహిం చినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. ముందుగా శ్రావణ మాసం రెండో సోమవారం వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శివాలయంలో దశమి పూజలు నిర్వహించి అనంతరం వర్షం కోసం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్ని ధానంలో భక్తులు పాల్గొని స్వామివారి పంచలోహ విగ్రహానికి 101 బిందెలతో జలాభిషేకం పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అంద జేశారు. ఈసందర్భం గా ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి మాట్లాడుతూ అదును దాటిపోయిన వర్షాలు కురవలేదని, గత మూడేళ్ల క్రితం ఇలాంటి పరిస్థితుల్లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్ని ధానంలో స్వామివారికి 101 బిందెలతో జలాభిషేకం



కార్యక్ర మం నిర్వహించడంతో భారీ వర్షాలు కురిశా యని, అందులో భాగంగా స్వామివారి విగ్రహానికి 101 బిందెలతో జలాభి షేకం పూజలు నిర్వ హించినట్లు తెలిపారు. భక్తులు కాయక ర్పూరం సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజాం, సుహాసిని, హెల్పర్ రవి, శివాలయం నిర్మాణ దాత మహమ్మద్ రఫీ,కుమార్ రాయల్, మీసేవ జయలక్ష్మి సుధాకర్,అఖిల,వెలుగు సిసీలు వేణు గోపాల్, సోమశేఖర్ రెడ్డి, అకౌంటెండ్ లక్ష్మి,,అనిమేటర్ బాలు, భక్తులు పాల్గొన్నారు.

# డిసిఓ కార్యాలయంలో అవినీతి ఉద్యోగులను విధుల నుండి తొలగించాలి

## – డిఆర్వోకు వినతిపత్రం అందజేసిన జిల్లా దళిత ప్రజా సంఘాల నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ ( డిసిఓ) కార్యాలయంలో ఏళ్ల తరబడి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న అవినీతి ఉద్యోగులను విధుల నుండి తొలగించాలని సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్లను డీసీఓ ఆఫీస్ లో పనిచేస్తున్న సిబ్బంది ఒక్కొక్క సీటు రూ. 20,000 నుంచి రూ. 30000 రూపాయలు అమ్ముకుంటున్నారని గతంలో అనేకమార్లు వెలుగులోకి వచ్చాయన్నారు.గత సంవత్సరంలో 200 సీట్లు వరకు అమ్ముకొని లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్నారని, సీట్ల దందాపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టి విధుల నుంచి తొలగించాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కే.పి.నారాయణస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు చిన్నపెద్దన్న ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య అధ్యక్షుడు మద్దులచెరువు మల్లి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారూరు చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రమణ, బడిగ రాజు, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వాణిజ్య దినోత్సవం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నంలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కామర్స్ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బుల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వాణిజ్య వాణిజ్య దినోత్సవాన్ని ఆగస్టు మొదటి సోమవారం నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత ప్రపంచంలో వాణిజ్యానికి ఉన్నటువంటి ప్రాముఖ్యతను గురించి పిల్లలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే శ్రీనివాసులు అధ్యాపకులు తెలుగు మాట్లాడుతూ వాణిజ్యంలో మెలకువలను గురించి వాణిజ్య సదుపాయాలను గురించి తెలియజేశారు. డాక్టర్ వి రాజ మహమ్మద్ లెక్చరర్ హిస్టరీ మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్యంలో ఎగుమతులు దిగుమతులు వాటి మీద ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. కామర్స్ విభాగాధిపతి డాక్టర్ జి ఓబులేసు మాట్లాడు తూ ప్రస్తుత కాలంలో బీకాం విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఏ దస్తగిరి ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ వ్యాపారము వాణిజ్యంపై మంచి అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు ఆనంద్ నాగేంద్ర వెంకట్ నారాయణ అధ్యాపకేతర బృందము విద్యార్థులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో దయనీయ స్థితిలో అన్నదాతలు

## – ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలైనా 3.26 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు

## – వర్షాలు కురవకపోతే పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి – జిల్లా రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు వైసిపి నేతల వినతి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారన్నారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయన్నారు. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతన్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోర్ల కింద, హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 7 లక్షల మంది రైతులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చీనీ తోటలకు అనంతపురం జిల్లా ప్రసిది అని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 92 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. గతంలో టన్ను చీనీ రూ.40 వేలు పలుకుతుండగా ఇప్పుడు రూ.20 వేలకు మించడం లేదని పేర్కొన్నారు. చీనీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా స్థానికంగానే గ్రామాల్లో ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: ప్రస్తుతం రైతాంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న పంటల బీమా చెల్లింపులను ప్రభుత్వమే చెల్లించి ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీ ఎస్ నాయకులు యూనియన్ బ్యాంక్ వద్ద ఆందోళన చేపట్టారు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు కత్తుల కొండయ్య ఆధ్వర్యంలో నాయకులు ఆదినారాయణ ఈరన్న రాజు, రంగస్వామి పాల్గొని ర్యాలీ ప్రదర్శనతో బ్యాంకు వద్దకు చేరుకొని నివారణలు చేశారు ప్రస్తుతం కరువు పరిస్థితులు కారణంగా రైతులు రుణాలు చెల్లించాలని స్థితిలో ఉన్నప్పటికీ అప్పులు చేసి మరీ చెల్లించారు ఇక బీమాను కూడా కట్టాలని చెప్పడం అన్యాయమని వాటి గడుపు పెంచడంతోపాటు ప్రభుత్వమే చెల్లించి రైతులకు ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మేనేజర్ శేషగిరి కి అందజేశారు

## చంద్రన్న సుఖీభవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### – మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగరాజు



మడకశిర మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నేడు స్థానిక పట్టణ పరిధిలోని ప్రసిద్ధి చెందిన శ్రీ మెట్టు బండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద నిర్వహించబోయే చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు తమ తమ ట్రాక్టర్లతో నిర్వహించే భారీ ర్యాలీకి తప్పకుండా హాజరు కావాలన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్లు, జడ్పిటిసిలు, మార్కెట్ యార్డ్ కమిటీ సింగల్ విండో అధ్యక్షులు, ఎంపీటీసీలు సర్పంచులు, మాజీ కన్వీనర్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లుమరి నాగరాజు నాయకులకు సూచించారు.

## పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి...

### – గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య, రవీంద్రనాథ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ అన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అకాడమిక్ మానిటరింగ్ జట్టును జిల్లా మరియు మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా, మండల స్థాయిలో ఉన్నత పాఠశాల నుండి ఏడుగురిని ప్రాథమిక పాఠశాల నుండి ఐదుగురిని ఎస్‌జి టిలను మొత్తం 12 మంది ఉపాధ్యాయులను సభ్యులుగా నియమించారన్నారు. ఈ కమిటీ వారానికి రెండు రోజులు, నెలకు 8 రోజులు పాటు పాఠశాలల మానిటరింగ్ పేరుతో వారి వారి పాఠశాలకు దూరమవుతారు. దీనివలన ఆ పాఠశాలల్లో విద్య కుంటు పడుతుంది. ఈ మధ్యనే బదిలీలలో అవగాహన రాహిత్యం వల్ల స్కూల్ అసిస్టెంట్లను పిఎస్ హెచ్‌ఎం గా పంపడం వల్ల ఇప్పటికే హైస్కూల్లో సబ్జెక్ట్ కొరత ఏర్పడింది. ఉపాధ్యాయులు లేక బోధన కుంటూ పడుతోంది . దీనివలన ఈ మధ్యనే తల్లికి వందనం డబ్బులు పడడం ద్వారా ప్రవేటు పాఠశాలల్లో ఫీజులు చెల్లించి ప్రైవేట్ స్కూళ్లకు తరలిపోతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు క్షీణ దశలో ఉంటే అకాడమిక్ మానిటరింగ్ ఫోరం పేరుతో ఉపాధ్యాయులను నెలకు ఎనిమిది రోజులు పాఠశాలకు దూరం చేయడం ఎంతవరకు సమంజసం. అలా కాదని ఈ మధ్యనే ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్కూల్ అసిస్టెంట్లను ఎంఈఓ-1 గా కూడా నియమించి వారిని కూడా వారానికి రెండు రోజులు పాఠశాల నుండి దూరం చేయడం జరిగింది.దీని వలన కూడా ఆ పాఠశాలలో పేద విద్యార్థులకు 8 రోజుల పాటు సబ్జెక్టు కొరత ఏర్పడుతుంది . జిల్లాలో పాఠశాలలపై పర్యవేక్షణకు మండల స్థాయిలో ఇద్దరు ఎంఈఓ లు డివిజన్లో ఒక డిప్యూటీ డిఇఓ జిల్లా స్థాయిలో డీఈఓ, డైట్ లెక్చరర్లు, డైట్ విద్యార్థులు అదనంగా ఉన్నారు . కావున పాఠశాల పై మానిటరింగ్ కొదవలేదు. ప్రభుత్వ పేద విద్యార్థుల దృష్టిలో నిర్ణయాలు తీసుకుంటే మంచిదని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గుజ్జల శివయ్య, డేగావత్ రవీంద్రనాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వివాహిత ఆత్మహత్య

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని డొక్కల పల్లి గ్రామం గొల్ల చిత్తన్న భార్య పుట్టమ్మ (52 )పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వీరేశ్ తెలిపారు.. ఎస్సై తెలిపిన వివరాల మేరకు పుట్టమ్మ బహిష్టు సమయంలో కడుపు నొప్పితో బాధపడుతుండే దని తెలిపారు. తమ పొలంలో పత్తి పంట క్రాస్ చేయుటకు కూలి మనుషులు వచ్చినందున డబ్బులు ఇవ్వమని తన భర్త గొల్ల చిత్తన్న అడిగినందున భర్త తన వద్ద డబ్బులు లేవని తర్వాత ఇస్తానని చెప్పగా ఆ విషయంలో భర్తతో గొడవపడి, తన భర్త పై కోపం పెంచుకొని తనకు కడుపునొప్పి ఉన్నందున జీవితంపై విరక్తి చెంది పత్తి పంటకు వాడే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. విషం తాగిందని తెలుసుకున్న భర్త గొల్లచితప్ప వెంటనే కర్ణాటకలోని తుంకూర్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు వారు తెలిపారు. కుమారుడు శివలింగప్ప ఫిర్యాదు మేరకు అగళి పోలీస్టేషన్ ఏ ఎస్ ఐ శ్రీరాములు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## కేంద్రీయ విశ్వ విద్యాలయంను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

అనంతపురం, మేజర్ న్యూస్ : గత నాలుగు రోజులు ముందు విద్యాలయంలో కొంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి వెంటనే స్పందించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించడం జరిగింది. ఆ సమయంలో అస్వస్థతకు గురైన విద్యార్థులు కు వివిధ పరీక్షలు నిర్వహించగా వైరల్ ఫీవర్స్ తో పాటు దగ్గు , జలుబు వంటి లక్షణాలు ఉన్నాయని వైద్యులు గుర్తించారు ఆ వెంటనే వైద్యులు చికిత్స అందించారు మరియు అక్కడే హెల్త్ క్యాంపు లు నిర్వహించారు ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం కోసం మరోసారి డీ యం హెచ్ ఓ సందర్శించి అక్కడి అధికారులతో మరియు విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని పై వారితో మాట్లాడి తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు వల్ల వైరల్ ఇన్ఫెక్షన్స్ వచ్చావని అందరికి నయము కావడం జరిగిందని తెలిపారు. ఐన హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## కుల ,మతాలకు అతీతంగా సేవా కార్యక్రమంలో అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్



హిందూపురం మేజర్ న్యూస్ :- స్థానిక పట్టణం లో శిరీష అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ లో 92 శాతం ఉత్తిర్ణత సాధించింది. తల్లిదండ్రులు ఉన్నతమైన చదువు చదివించాలనే సమయంలో ఆ విద్యార్థిని తండ్రి చనిపోవడం జరిగింది. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి దూరం కావడం తో పై చదువు చదవడానికి వాళ్ళ దగ్గర ఏమాత్రం స్తోమత లేదు.హిందూపురం పరిసర ప్రాంతం లో ఉన్న ఎల్ ఆర్ జి అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్ సహకారంతో విద్యార్థినికి నీట్ పరీక్ష రాయడానికి సంసిద్ధం కావడానికి కావాల్సిన పుస్తకాలు తన సొంత డబ్బులు లతో ఉచితంగా ఆ విద్యార్థినికి అందించడం జరిగింది. విద్యార్థిని కలలుగన్న ఎన్.బి.బిస్.విద్య అభ్యసించడానికి ఎల్లప్పుడూ అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటామని ధైర్యాన్ని, నమ్మకాన్ని తెలియజేయడం జరిగింది.సహాయం అడిగిన వెంటనే నీట్ శిక్షణ కు పుస్తకాలు అందించినందుకు ప్రసాద్ కు ధన్యవాదములు తెలియజేయండి జరిగింది. ఈ కార్యక్రమం లో ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎమ్,డి, ఎస్ అమన్,మాజీ విద్యార్థి నాయకుడు అబిలాష్, ట్రస్ట్ కార్యదర్శి ఉమర్ ఫరుక్, ట్రస్ట్ బ్లెడ్ అధ్యక్షులు సాదిక్, కోశధికారి ఆర్ఫాద్,సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీడిని సన్మానించిన ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది



అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 04: మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది మడకశిర పట్టణంలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం నందు అమరాపురం మండలానికి చెందిన ఏపీవో శివన్న మరియు జేఈ జగదీష్ తమ సిబ్బంది తో కలిసి ఆధ్వర్యంలో ఏపీ డి శివానంద నాయక్ ను ఘనంగా సమితించారు. మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు, ఉపాధి హామీ కూలీలకు తమదైన శైలిలో సేవలందించడంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు రవికుమార్, దేవరాజు, గౌడ రంగప్ప, ప్రదీప్, గిరీష్, మంజునాథ్, ముద్ద రాజు, నాగరాజు, చంద్రప్ప, ఓంకార్, ఎర్రగుంటప్ప, వెంకట్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రోడ్డు కాంట్రాక్టర్‌పై బెదిరింపులకు పాల్పడడంపై కేసు నమోదు

కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండలం లోని ఇరగంపల్లి నుండి తలమర్లకు పంచా యతీ రాజ్ డిపార్ట్మెంట్ వారు నాబార్డ్ నిధుల ద్వారా తారు రోడ్డు వేయిస్తు న్న దానిని ఇరగంపల్లి గ్రామానికి చెందిన అంకె రామంజి, కుంపటి శివలింగం, అనంతపురం జిల్లా కంబదూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి, కోగర శివకుమార్ అనువారు సదరు రోడ్డు కాంట్రాక్టర్ మూడమాల రమ ణారెడ్డి కూలివాళ్లతో పని చేయిస్తుండగా అతనినీ పని చేయనీయకుండా అడ్డుకొని అతని బెదిరించినారని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొత్తచెరువు అప్ గ్రేడ్ స్టేషన్ సిఐ మారుతి శంకర్ తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన




మడక శిరా, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులకు అనుమతి లేదని చెప్పడం సిగ్గు చేటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈ రేష్ తెలిపారు. స్థానిక పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను,ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా కమిటీ తరపున డిమాండ్ గా చేస్తున్నామన్నారు.పాఠశాల విద్యా కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేం దుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు చూపించి ఎవరిని లోపలకి రానివ్వకుండా వ్యాపార సంస్థల వ్యాపారం మరింత దండు కోవడా నికే సర్కులర్ గా వారు పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కే ప్రయత్నమేనన్నారు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపారన్నారు.ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పోరేటు పాఠశాలల్లో విద్యావ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా ఇక నుండి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందని. దీంతో వారి దోపిడీ పెంచుకు నేందుకు దోహదపడతాయన్నారు.తక్షణమే సర్కులర్ ఉపసంహరించు కోవాలని జిల్లా ఎస్ఎఫ్ఐ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముతహిర్, షాహిద్, సాయి, తిమ్మరాజు, దేవ విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పేద విద్యార్థులకు వరం

### విద్యార్థుల్లో విలువల బోధనతో సుస్థిర జీవనశైలికి శిక్షణ
### - అధికారులు పలుమార్లు పర్యటించి పాఠశాలను మెచ్చుకున్నారు..





గార్లదిన్నె మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడినవని అంటారు. కానీ గార్లదిన్నె లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చూస్తే ఆ మాటే వెనక్కి తీసుకుంటారు. కార్పొరేట్ మాదిరి గానూ కాదు కార్పొరేట్ కి మార్గదర్శకంగా నిలిచే విధంగా విద్యాబోధన, నైతికత, వ్యక్తిత్వ వికాసం, అన్నింటిలోనూ ముందుంటు ప్రభుత్వం చేపట్టిన చదువే మార్గం అనే తత్వానికి జీవం పోస్తుంది. గార్లదిన్నె మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పేరు వినగానే ఇప్పుడు విద్యా రంగంలో విశ్వాసం కలుగుతుంది. ఆరవ తరగతినుండి ఇంటర్ వరకూ 280 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. కానీ ఇది కేవలం చదువుకునే స్థలం కాదు పూర్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కేంద్రంగా మారింది. ఉదయం వ్యాయామం, యోగా, సృజనాత్మక తరగతులు సాయంత్రం ఆటలు, పోటీలు ఈ పాఠశాలలో చదువుతో పాటు శరీర సౌష్టవం, మనోధైర్యం, ఆచరణ పరంగా విలువలు నేర్పుతున్నారు. పదో తరగతి విద్యార్థినులు గత ఏదాది 85 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలలో సాగుతున్న నాణ్యతను నిగూఢంగా తెలుపుతోంది. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు తల్లుల్లా, తోబుట్టువుల్లా మారి బోధన అందిస్తున్నారు. ప్రిన్సిపాల్ నాగ సత్య పర్యవేక్షణలో ప్రతి విద్యార్థిని నిష్ణాతురాలిగా తీర్చిదిద్దబడుతోంది. భోజనంలో ప్రభుత్వం సూచించిన మెనూను సమర్ధవంతంగా అమలు చేస్తూ, మూడు పూటలా రుచికరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందిస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదిగేలా టీచర్లు కట్టుబాటుగా పని చేస్తున్నారు అన్ని ఆమె తెలిపారు.ఇంత శ్రమను చూసిన విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, ఐసీడీఎస్ అధికారులు పాఠశాలను పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఆదర్శంగా నిలుస్తోంది అని మెచ్చుకున్నారు.

## ప్రధానోపాధ్యాయుల సంఘం పెనుగొండ డివిజన్ అధ్యక్షులుగా కేశవ మూర్తి ఏకగ్రీవం

హిందూపురం మేజర్ న్యూస్: ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ఎన్నికలు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రధానోపాధ్యాయుల సంఘం పెనుగొండ డివిజన్ అధ్యక్షులుగా స్థానిక హిందూపురం పట్టణానికి చెందిన ఎన్. కేశవమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఎన్ .కేశవ మూర్తి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశులు, వెంకటరమణ, చంద్రశేఖర్, శ్రీనివాసులు ,జయ శ్రీ, వాణిశ్రీ, పద్మావతి , సవితమ్మ తదితరులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన కేశమూర్తిని అభినందించి ఘనంగా సన్మానించారు.



## ఈ పంట నమోదు ఉద్యాన పంటల పరిశీలన..

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను పరిశీలించినట్లు ఉద్యాన శాఖ అధికారి శైలజా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగుచేసిన ప్రతి ఉద్యాన పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.పంట నమోదు ఆధారంగా ప్రభుత్వం ద్వారా పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి పథకాలు లబ్ధి పొందవచ్చని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉంటే పంటలను నీటి ఎద్దడి నుంచి సంరక్షించుకోవడానికి ఉద్యాన శాఖ ద్వారా ఫారం పాండు యూనిట్ కొరకు 50శాతం రాయితితో అందిస్తున్నట్టు తెలియజేశారు. గ్రామంలో ఫారం పాండు కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు అట్టే పరుష రాముడు , పురుషోత్తం రెడ్డి, రామాంజన్ రెడ్డి రైతులు పొలాలను క్షేత్ర స్థాయిలో ప్రిలిమినరి సందర్శన చేసి రైతులకు ఫారం పాండు యొక్క ఉపయోగాలను తెలియజేశారు.పంటకోత అనంతరం పంటలను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌస్ కూడా ఉద్యాన శాఖ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ముని కుమార్, ఉమాదేవి పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఆవరణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ వర్షాలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గడ్డి, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో పాఠశాల ఆవరణంలో విషపురుగులు బెడద, అపరిశుభ్రతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల్లో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టి పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల యల్లన్న, ఎస్సీ,ఎస్టీ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు, అప్పా జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, నాయకులు బాణాసి శీనా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే ఆరోగ్యం

### – అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం

### డా. కె. మౌనిక రెడ్డి, కన్సల్టెంట్ పీడియాట్రిక్స్ , నియోనాటాలజిస్ట్, కిమ్స్ సవీర, అనంతపురం



అనంతపురం, మేజర్ న్యూస్ : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ఎన్నో పోషకాలు ఉన్న ఈ పాలు పసిపిల్లల్ని చాలా ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో తోడ్పడతాయి. అయితే గత కొంత కాలంగా తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వకపోవడం అనే ట్రెండ్ రోజురోజుకూ పెరుగుతోంది. అప్పుడే తల్లయిన వాళ్ళలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఏదో ఒక కారణం వల్ల తల్లిపాలు ఇవ్వడం లేదు. గత రెండు మూడేళ్లుగా ఇలాంటి మహిళల సంఖ్య వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ తీసుకున్న ఆహారం తేలిగ్గా, సులభంగా జీర్ణం కావడానికి తల్లిపాలే సరైనవి. ఈ తల్లిపాల ద్వారానే బిడ్డకు కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం అందుతాయి. అంతేకాదు.. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవు. కాబట్టి వీటిని తీసుకున్న పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గా పని చేస్తుందని, అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగు నుంచి 5 రోజులపాటూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను 'ముర్రు పాలు' అంటారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కాలగనివ్వవు. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

అంతే కాదు ఎదిగే బిడ్డ వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడడంలోనూ తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయి. కేవలం చిన్నప్పుడే కాదు.. పెద్దయ్యాక కూడా అధిక బరువు, స్థూలకాయం.. వంటి సమస్యల బారిన పడకుండా కూడా కాపాడతాయి. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లికి అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయి. గర్భస్థ సమయంలో పెరిగిన బరువు తగ్గడం, రొమ్ము క్యాన్సర్ బరిన పడకుండా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలకు కూడా తల్లి పొందుతుంది.

బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం. అయితే ఆరు నెలలు దాటిన తర్వాత చాలామంది పిల్లలకు ఘనాహారం ఇవ్వటం ప్రారంభిస్తారు. ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారు. దీని ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు ఘనాహారంతో పాటు మధ్యమధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిది. కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం బిడ్డకే కాదు తల్లికి కూడా శ్రేయస్కరం.

## పరిగి ప్రెస్‌క్లబ్ స్థలం కొరకు వినతి పత్రం

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ స్థలము కొరకు సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో హసీనా సుల్తానా గారికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గిరీష్ కుమార్ కార్యవర్గం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పత్రికల్లో ఛానల్లో పనిచేస్తున్న విలేకరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ హసీనాసుల్తానాకు పరిగి మండల విలేకరుల సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రమేష్ మూర్తి హరి శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ నవీన్ మధు చాంద్ భాషా మహేష్ రామకృష్ణ పాల్గొన్నారు.

# వసతి గృహాల, విద్యార్థుల సమస్యలు కూటమి ప్రభుత్వానికి పట్టవా?

### – పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలి

### – అనంతపురము కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న ధర్నా

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి సంక్షేమ, గురుకుల పాఠశాలలు, కెజిబివి పాఠశాలల్లో విద్యార్థులు కనీస సౌకర్యాలు నోచుకొక విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం అనంతపురము కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తు వినూత్న ధర్నా నిర్వహించారు. గత పది రోజులుగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వసతి గృహాలను సందర్శించి విద్యార్థులు రాసిఇచ్చిన సమస్యలై ఆర్జీలతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంత రాయుడు ,కుళ్లాయిస్వామి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పది రోజులపాటు ఏఐఎస్ఎఫ్ వసతి గృహాల సందర్శనలో ఎక్కడికి వెళ్లిన సమస్యలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. జిల్లాలో నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో మూతబడి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించి మరమ్మతులు చేసి ప్రారంభిస్తే కొన్ని వందల మంది విద్యార్థులు ఉండడానికి అవకాశం ఉందన్నారు. గుత్తి బీసీ మహిళా వసతి గృహంలో 200 మందికి పైగా విద్యార్థులు ఉంటే 11 రూములు మాత్రమే ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలవిద్యార్థులకు జైల్లో ఉన్న ఖైదీలకు వంద రూపాయలకు పైగా రోజుకు బడ్జెట్ కేటాయిస్తుంటే హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు రూ. 53 రూపాయలు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా వసతి గృహాల విద్యార్థులకు సరిపడ గదులు మరుగుదొడ్లు స్నానపు గదులు లేవని వాటిని నిర్మించాలని పేర్కొన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్స్ లేవని,



విద్యార్థులకు సరిపడా స్నానపు గదులు లేక ఆరు బయట స్నానపు చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందన్నారు. వార్డెన్ లో స్థానికంగా ఉండకుండా, అక్కడ పనిచేస్తున్న వంట మనసులు హాస్టల్లో నడుపుతున్నారన్నారు. వసతి గృహాల్లో స్థానికంగా లేనటువంటి వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసి వాటిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్జీలతో తీసుకెళ్లి ఏఐఎస్ఎఫ్ నాయకులు డిఆర్వో మలోలాకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షులు నరసింహయాదవ్ ,వంశీ ,మంజునాథ్ ,జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్ ,చందు ,జిల్లా కార్యవర్గ సభ్యులు పవన్ ,నవీన్ ,వినోద్ ,రాజేష్, సమీర్ ,మురళి, పండు ,రోహిత్ నాయకులు రజినీ ,హర్ష ,హేమంత్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగత్వం పెన్షన్లు మంజూరు చేయండి..

### కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన వికలాంగులు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టుకతో వచ్చిన వికలాంగత్వం తో పాటు ప్రమాదాల వల్ల వికలాంగత్వం ఏర్పడిన తమకు వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వికలాంగులు తమకు వికలాంగత్వం పెన్షన్లు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు విన్నవించుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని అమరాపురం మండలం ఆరోపల్లి తండాకు చెందిన తిప్పేబాయి అనే మహిళకు 100% వికలాంగత్వం సర్టిఫికెట్ ఉన్నది. 100% వికలాంగత్వం ఉన్న తమకు అధికారులు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయడం లేదని, వృద్ధులు- వితంతువులు మాదిరిగా 4000 పెన్షన్ ఇస్తున్నారని, తన వికలాంగత్వం పరిశీలించి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. అమరాపురం మండలంలోని మదన కుంట గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తికి 79% వికలాంగత్వం ఉన్నట్టు అధికారులు ధ్రువీకరించి సర్టిఫికెట్ అందజేశారు. తాను పూర్తిగా మంచానికే పరిమితం అయ్యానని, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లికి చెందిన లోకేశ్వర్ నాయుడు 2019 జరిగిన ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో లోకేశ్వర్ నాయుడు యొక్క స్పైనల్ కార్డ్ పూర్తిగా దెబ్బతినడంతో మంచానికే పరిమితమయ్యాడు. తనకు 2021 ఫిబ్రవరిలో పెన్షన్ మంజూరు అయిందని ఆ పెన్షన్ ను 2023 జులైలో తొలగించారన్నారు. తన పెన్షన్ ను తిరిగి పునరుద్ధరించాలని ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో రెండుసార్లు ఫిర్యాదులు చేశానని, ఇప్పటివరకు తనకు పెన్షన్ మంజూరు కాలేదని లోకేశ్వర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెన్షన్ కోసం లోకేశ్వర్ నాయుడు మూడోసారి ఫిర్యాదు చేసుకోవడానికి వచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగే సదరన్ క్యాంపు లలో కొందరు అధికారులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుంటూ, అర్హులు కాని వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిజమైన వికలాంగులను గుర్తించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తే వికలాంగత్వంతో బాధపడుతున్న వారు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగే అవకాశం ఉండదని పలువురు పేర్కొంటున్నారు.

## కక్కలపల్లి గ్రామ పంచాయతీలో మీ సమస్య –మా బాధ్యత

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెడుతున్న "మీ సమస్య –మా బాధ్యత" కార్యక్రమాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై టిడిపి మాజీ మండల కన్వీనర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ చల్లా జయక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లా ఆధ్వర్యంలో ఆర్జీలను స్వీకరించారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, ఫించన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు కోసం అధికంగా ప్రజలు ఆర్జీలను అందచేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని పరిష్కరించడానికే కూటమి ప్రభుత్వం మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ ,క్లస్టర్ ఇంచార్జ్ చల్లా జయకృష్ణ,పంచాయతీ సెక్రటరీ హిదయతుల్లా, టిడిపి నాయకులు నారాయణస్వామి ,శంకర్ ,పూజారప్ప, వలి ,ప్రకాష్ ,సుధాకర్ ,మధు ,డీలర్లు వెంకటేష్ ,మసూద్ ,రాజు ,అన్వార్ ,అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణం 36,37 వార్డుల నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం నుండి ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నిన్నిటిని ఒక్కోటిగా నెరవేరుస్తూ వస్తున్నారు. అవ్వ తాతలకు రూ.4000లు పెన్షన్, మహిళలకు సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు, ముక్యంగా సూపర్ సిక్స్ లో అతి ముఖ్యమైనది తల్లికి వందనం, మొన్నటిరోజున రైతన్నకు అండగా నిలిచేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 7000రూపాయలు రైతన్నల ఖాతా లో జమ చేశారు. ఇంతకుముందు ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే డబ్బులు ఇచ్చేవారు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి డబ్బులు ఇచ్చి పేద కుటుంబాలకు ఎంతో మంచి చేసారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అలాగే వైసీపీ ప్రభుత్వం రైతన్నకు 7500 మాత్రమే ఇచ్చేది ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 14000 వేల రూపాయలు ఇస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం కూడా అమలు చేస్తారు ఇంక మిగిలిన హామీలు కూడా త్వరలోనే నెరవేర్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్త శుద్ధిని నిరూపించుకుంటారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు 36, 37 వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కనేకల్లు క్రాస్ లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ నందు సోమవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. ఉషారాణి, జడ్పిటిసి సభ్యురాలు డి.పద్మావతి, వై.యస్.ఆర్ జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి నాయకుల సమక్షంలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసింది అన్న వైనాన్ని ప్రజలకు వివరించారు. అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా జగనన్న ప్రభుత్వంలో కరోనా కష్టకాలం లో కూడా సంక్షేమ పథకాలు అమలు చేశారని నాయకులు గుర్తు చేశారు. ఏడాది తిరగక ముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, ఆర్కే బద్రి, వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, పాలేగార్ గోవిందరాజులు, కావలి ఉదయ్ కుమార్, విలేకర్ రవి, పులిచెర్ల బాబు రెడ్డి, కనేకల్ మండల యువజన విభాగ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎర్రగుంట హనుమంతు, కణేకల్ యూత్ అధ్యక్షుడు తేజ, పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి యోగ పోటీల్లో విజేతలు..

# చిన్న హెూతురు విద్యార్థులు

## యోగ మాస్టర్ తాటికొండ వెంకట్

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న హెూతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి యోగ పోటీల్లో పాల్గొని విజేతలుగా ఎంపిక కావడం హర్షనియమని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు తాటికొండ వెంకట్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు. సోమవారం జిల్లా స్థాయి యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ తాటికొండ వెంకట్ మాట్లాడుతూ యోగాసన భారత్ ఆయుర్ ఆధ్వర్యంలో ఉరవకొండ జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో గత ఆదివారం జిల్లాస్థాయి యోగ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో చిన్న హెూతుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సబ్ జూనియర్ ( 10 - 14 సం.) విభాగంలో విజేతలుగా నిలిచినట్లు వెల్లడించారు. బి నవీన్ కాళ్ళ మీధ నిలబడి చేసే ఆసనంలో గోల్డ్ మెడల్, సి వైష్ణవి, కళాత్మక్ ఏకల్ యోగాసనలో గోల్డ్ మెడల్, టి సంతోష్, ఎం చరణ్, కళాత్మక్ యుగల్ యోగాసనాలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. బి దిలీప్ శరీరాన్ని మెలితిప్పే యోగాసనలో సిల్వర్ మెడల్, ఎస్. సాజిదా కాళ్ళ మీద నిలబడి చేసే ఆసనంలో కాంస్య జ్ఞాపకను అందుకున్నట్లు తెలిపారు. ఇందులో గోల్డ్ మెడల్ సాధించిన విజేతలు సెప్టెంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని యోగ గురువు తాటికొండ వెంకట్ తెలిపారు.

## ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తక్షణం స్పందించిన

### ఫోన్లో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

### తక్షణం మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించిన ఎమ్మెల్యే



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని పెద్ద మట్లగొంది గ్రామంలో వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న 22 మంది గ్రామస్తులు శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. బాధితుల్లో 10 మందిని తక్షణమే ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించడం జరిగింది. ఈ విషయమై శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందిస్తూ, బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ తో ఫోన్లో మాట్లాడటం జరిగింది. ప్రాథమికంగా ఇది కలుషిత నీటి వల్ల అని అనుమానించినప్పటికీ, నాగులకు పాలు పోసిన తరువాత ప్రసాదంగా పంచిన పదార్థాల వలన ఫుడ్ పాయిజనింగ్ జరిగిందని వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం శింగనమల సిహెచ్‌సి ఆసుపత్రిలో అన్ని అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే సూచనలతో అదనపు వైద్య సిబ్బంది, మందులు, సదుపాయాలను ఏర్పాటు చేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించిన మారెన్న బ్రదర్స్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు వైసీపీ సీనియర్ నాయకులు మారంపల్లి మారెన్న శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారికి గంగపూజ రుద్రాభిషేకం ఆకు పూజ తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వందలాదిని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకిపై పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. అనంతరం శ్రీ చికెన్ ఈశ్వర స్వామి దేవాలయం నందు మాల్యం భక్త బృందంచే భజన గీతాలు ఆలపించారు. అనంతరం తీర్థ ప్రసాదం వినియోగించారు.

# పెద్దిరెడ్డిని కలిసిన 'చవ్వా'



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ సీనియర్ నాయకులు, చిత్తూరు పార్లమెంట్ పరిశీలకులు చవ్వా రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, రెడ్డప్ప లు సోమవారం తిరుపతిలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ, పార్టీ పటిష్టతపై చర్చించుకున్నట్లు చవ్వా రాజశేఖరరెడ్డి మీడియాకు తెలిపారు.

## యాడికి మండల కేంద్రంలో హైస్కూలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ చేసిన తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** సోమవారం మండల కేంద్రమైన యాడికి లో జడ్పీ హైస్కూల్ నందు తాడిపత్రి శాసనసభ్యులు జె.సి అస్మిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల ఆవరణమంతా కలియతిరిగి, విద్యార్థినీ విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, కొన్ని మరుగుదొడ్లకు డోర్లు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణము నందు మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ వారికి తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సరైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే వైద్యులు చెప్పాలని ఎమ్మెల్యే వైద్యులను కోరారు. కమలపాడు రోడ్డులోని ముస్లిం షాది ఖానా, సంత మార్కెట్లోని కళ్యాణ మండపమును పరిశీలించి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సోమవారం కావడంతో మార్కెట్ వచ్చిన వారితో శాసనసభ్యులు వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ కు వెళ్లే దారి అంతా బురదమయం కావడంతో సి.సి. రోడ్డుకు తగిన నిధులు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చల్లా కిషోర్ చౌదరి బదిలీ... ఘనంగా వీడ్కోలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల కేంద్రంలోని ఉప ఖజానా కార్యాలయం లో 2016 నుండి 2025 వరకు 9సంవత్సరాలు పైబడి సుధీర్ఘంగా సీనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహించి మచ్చలేని ఉద్యోగగా పేరు తెచ్చుకున్న చల్లా కిషోర్ చౌదరి బదిలీ వీడ్కోలు సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ఖజానా అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ తోటి అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్స్ తో సస్సాంబంధలు కలిగి అందరిలో ఒకడిగా మెలిగిన, కణేకల్ ఎన్జీవో సంఘ అధ్యక్షులు పనిచేసిన చల్లా కిషోర్ చౌదరి పనితీరు అమోఘం అని కొనియాడారు. అకౌంటెంట్ రాజేష్, ఏపీవో సుధాకర్, అగ్రికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఆనందరాజు, ఏపీటీఎఫ్ టీచర్ వెంకటేష్, ఎంపీడీఓ ఆఫీస్ టైపిస్ట్ భాస్కర్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ మారుతీప్రసాద్, పంచాయతీ కార్యదర్శి జాఫర్ శివయ్య, వన్నూరుస్వామి, తుపదమ్మ తదితరులు పాల్గొని కిషోర్ చౌదరి సేవలకు ఘనంగా సన్మానం, వీడ్కోలు పలికారు.